


# యాదగిరి గుట్టలో భక్తుల రద్దీ




8వ పేజీలో..

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 21, జూలై 2025 16 పేజీలు





## బోగస్ రైతుల సృష్టికర్తలు సెంటర్ నిర్వాహకులే!

- వరుస వార్త కథనాలతో ఉలిక్కి పడుతున్న అధికార యంత్రంగాం
- చెల్లింపు వివరాల గోప్యతపై పలు అనుమానాలు
- రాష్ట్ర విజిలెన్స్ శాఖకు చేరిన ధాన్యం కొనుగోళ్ల అక్రమ వ్యవహారాలు
- మిల్లుల వద్ద ధాన్యం నిల్వలపై ఆరా తీయనున్న విజిలెన్స్
- విజిలెన్స్ విచారణను అడ్డుకునేందుకు అక్రమార్కుల భారీ కుట్రలు
- లోతైన విచారణ కోసం దృష్టి సారించిన జిల్లా కలెక్టర్
- తనదైన శైలిలో కూపీ లాగుతున్న రెవిన్యూ అదనపు కలెక్టర్
- ఇంటిగుట్టు లీకులపై నివ్వెరపోతున్న శాఖా అధికారులు
- సివిల్ సప్లై శాఖలో ఏళ్ల తరబడి పేరుకపోయిన ఔట్ సోర్సింగ్ సిబ్బంది
- గుట్టు విప్పేందుకు వివరాలను సిద్ధం చేస్తున్న అధికారులు

ప్రభాతవార్త – భువనగిరి

ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంలో చోటు చేసుకున్న అక్రమాల బాగోతాలపై 'వార్త' దినపత్రిక వరుస కథనాలతో ఉతికి ఆరేస్తుంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కడంతో పాటు బోగస్ రైతులను సృష్టించి ధాన్యం కొనుగోళ్లు చేసినట్లు, సదరు ధాన్యం మిల్లుల్లో దిగుమతి అయినట్లు కనికట్టు లెక్కలు సృష్టించిన అక్రమార్కులపై విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు సంబంధిత అధికారులు సమాయత్వం అవుతుండటంతో అక్రమార్కులు తీవ్ర అయోమయానికి గురౌతున్నారు. బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా కొనుగోలు కేంద్రాల వారీగా నగదు

2 లో..



## సొంతింటి కల నెరవేరిన వేళ

ఆలేరు, ప్రభాతవార్త

ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నిజమవుతుంది. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టినప్పటి లబ్ధిదారులో ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తుంది, ఆలేరు మండలానికి ఇప్పటివరకు 331 ఇండ్లు మంజూరు చేయగా, 323 మంది లబ్ధిదారులు ప్రారంభించుకున్నారు.ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్య విప్ బీర్ల అయిలయ్య


- సంతోషం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు..
- 331 ఇండ్లు మంజూరు..
- 323 పనులు మొదలు.
- వికలాంగులకు 50 బస్తాల సిమెంటు, గృహప్రవేశం సందర్భంగా పట్టుబట్టలు ఇస్తానన్న ప్రభుత్వ విప్ బీర్ల

2 లో..



## ఇక గ్యాస్‌పై.. భోజనం తయారీ

### పాఠశాలలకు ఇవ్వనున్న గ్యాస్ కనెక్షన్లు



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : గృహాల్లో, హోటల్స్ లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో, వసతి గృహాల్లో ఎక్కడ చూసినా గ్యాస్ పైనే వంటలు తయారీ చేస్తున్నారు. గ్యాస్ కనెక్షన్ లేని వారంటూ లేరు. కేంద్ర ప్రభుత్వము వివిధ పథకాల కింద ప్రజలకు, విద్యా సంస్థలకు, వసతి గృహాలకు గ్యాస్ కనెక్షన్స్ అందజేస్తుంది. కట్టెల పొయ్యి పై వంటలు తయారు చేసే పరిస్థితి ఎక్కడా లేదు. గత నాలు గైదు సంవత్సరాలుగా ఎక్కడ చూసినా వంట గ్యాస్ దర్శనమిస్తున్న సంగతి తెలిసింది. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో పనులతో బిజీగా గడిపే ప్రజలు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ గ్యాస్ లేకపోతే ఇబ్బందులు పడుతున్నారు. సమయం ఆదా కావాలంటే తక్కువ సమయంలో గృహాల్లో పనులు పూర్తిచేసుకుని ఉద్యోగాలకు, వ్యాపారాలకు వివిధ పనులకు వెళ్లాలంటే గ్యాస్ పొయ్యిలు తప్పనిసరి అయింది. అందుకే ప్రభుత్వాలు విరివిగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తూ అడిగిన వారందరికీ అందజేస్తున్నారు.

2 లో..

- కట్టెల పొయ్యిలకు స్వస్తి
- పాఠశాలలకు చేరిన వంట పాత్రలు
- ఆగస్టు 15 నాటికి పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## ఇక గ్యాస్ పై భోజనం తయారీ

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్ర ప్రభుత్వము సబ్సిడీ కూడా ఇస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వము గృహజ్యోతి పథకం ద్వారా 500 రూపాయలకు సిలిండర్ అందిస్తుంది. దీంతో ఎంతోమందికి ప్రయోజనం కలగడంతో పాటు గ్యాస్ కనెక్షన్ల సంఖ్య కూడా పెరుగుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ గురుకుల పాఠశాలల్లో సైతం గ్యాస్ పైనే వంటలను తయారు చేస్తూ సకాలంలో పిల్లలకు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా భోజనం తయారీకి గ్యాస్ కనెక్షన్లను ఇచ్చేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ఆవిర్భవించింది. నాటినుండి మధ్యాహ్న భోజనాన్ని పాఠశాలల్లో మహిళా ఏజెన్సీల సభ్యులు కట్టెల పొయ్యిల మీద తయారు చేస్తున్నారు. దీంతో నానా ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. విపరీతమైన పొగతో భోజనం తయారు చేస్తున్న మహిళలు అవస్థలు పడుతున్నారు. దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో పొయ్యిల మీద మధ్యాహ్న భోజనాన్ని తయారుచేసిన మహిళలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం కట్టెల పొయ్యిల మీదనే మధ్యాహ్న భోజనం తయారు చేసి విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ కట్టెల పొయ్యి మీద భోజనం, కూరలు తయారు చేసే సమయంలో తీవ్రమైన పొగ మహిళలను ఇబ్బందులకు గురిచేస్తుంది. పలు పాఠశాలల్లో వంట గదులు లేక ఆరుబయటే వంటలను తయారు చేస్తున్నారు. దీంతో పొగ చుట్టుముట్టుతుంది. విద్యార్థులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదు. వర్షాకాలంలో కట్టెల పొయ్యి మీద వంటలు తయారు చేయడం మరింత ఇబ్బందిగా మారింది. కట్టెలు మండకపోవడంతో అవస్థలు పడుతున్నారు. సమస్యలను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వము సర్కారు పాఠశాలలకు వంట గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేయాలని నిర్ణయించింది. ఆగస్టు 15 నాటికి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు అందజేసే ప్రక్రియ పూర్తి చేయించాలని ప్రభుత్వము ఆదేశించింది. ఈ మేరకు కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యాపేట జిల్లాలో 1050 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 871 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతుంది. భోజన పథకం నిర్వహణ మహిళ సంఘాలకు అప్పగించారు. ఏజెన్సీల మహిళలే భోజనాన్ని తయారు చేస్తున్నారు. ఇక గ్యాస్ సరఫరాకు విద్యాశాఖ అధికారులు కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్ని పాఠశాలల్లో భోజన పథకం అమలు జరుగుతుంది ఎన్ని గ్యాస్ కనెక్షన్లు అవసరం అవుతాయో లెక్కలేస్తున్నారు. పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. నల్గొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఏ ఏ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు జరుగుతుందో లెక్కలు తీస్తున్నారు. అందుకు అనుగుణంగా గ్యాస్ కనెక్షన్లు అందజేయనున్నారు. ఇది ఇలా ఉండగా భోజన పథకం నిర్వాహకులకు ప్రభుత్వము గ్యాస్ సిలిండర్, స్టవ్ ఉచితంగా ఇస్తారు. గ్యాస్ మాత్రం భోజన పథక నిర్వాహకులు తెచ్చుకోవాల్సిందే. ప్రాథమిక పాఠశాలలకు ఒక్క భోజనానికి రూ 6.19 పైసలు, ఉన్నత పాఠశాలలకు రూ. 10.67 పైసలు ఇస్తారు. గుడ్డుకు రూ. 6 తో పాటు నెలవారి వేతనం కింద వంట కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడువేల రూపాయలు చెల్లిస్తారు. మధ్యాహ్నాం భోజన పథక కార్మికులకు గౌరవ వేతనం కూడా సక్రమంగా ఇవ్వడం లేదని అంటున్నారు. నెలవారీగా బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి పథకాన్ని నిర్వహిస్తున్నామని వాపోతున్నారు. నాలుగైదు మాసాలకోసారి బిల్లులు చెల్లిస్తుండడంతో చేసిన అప్పులకు వడ్డీ చెల్లించడమే సరిపోతుందని కష్టపడినందుకు ఫలితం దక్కటం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలల బిల్లులతోపాటుఈ విద్యా సంవత్సరం జూన్ నెల బిల్లులు కూడా మంజూరు కాలేదు. జూలై మాసం కూడా పూర్తికావస్తుంది. నెలల తరబడి బిల్లు లు రాకపోవడం తో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు అంటున్నారు. కాగా వంటల తయారీకి నాణ్యమైన పాత్రలు వినియోగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. వంట పాత్రలను భోజన పథకం అమలవుతున్న పాఠశాలలకు చేర్చారు. ఇక గ్యాస్ కనెక్షన్లు చేర్చాల్సి ఉంది. జిల్లా కలెక్టర్ల అధ్యక్షత న జిల్లా స్టీరింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ ఉంటుంది. మండల స్థాయిలో తహసిల్దార్ చైర్మన్ గా మండల కమిటీలను ఏర్పాటు చేస్తారు. త్వరలో సమావేశాలు నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేసేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకానికి సంబంధించి గ్యాస్ కనెక్షన్లు అందజేసే ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో భోజన పథక నిర్వహణ ఏజెన్సీల మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. గ్యాస్ సిలిండర్ తో పాటు గ్యాస్ కు అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వం భరిస్తే బాగుంటుందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. నిండు సిలిండర్లు అందజేయాలని కోరుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ గ్యాస్ కనెక్షన్లు అందజేస్తుండడంతో కార్మికుల ఇబ్బందులు తొలగుతున్నాయి.

## సొంతింటి కల సాకారమైన వేళ

(మొదటి పేజీ తరువాయి..)

పలుచోట్ల ఇంటి నిర్మాణ పనులు భూమి పూజ చేశారు. వికలాంగులకు, అతిపేద కుటుంబాలకు 50 బస్తాల సిమెంటును అందజేసి గృహప్రవేశం సమయంలో పట్టుబట్టలు పెడతానని ప్రభుత్వ బీర్ల ఐలయ్య ప్రకటించారు.

**ఇండ్ల నిర్మాణ వేగవంతం....**

పేదలకు సొంతింటి నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం ప్రవేశపెట్టింది. మండలంలో ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను చకచకా చేస్తున్నారు. పేదల సొంతింటి కల నెరవేరుతుండడంతో లబ్ధిదారుల ముఖంలో చిరునవ్వులు చింతిస్తున్నాయి. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి అధికారులు మంజూరు పత్రం అందజేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలేరు మండలం లో 16 గ్రామాలు ఉన్నాయి, ఇందులో ఇండ్లు మంజూరు చేసి లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. తరగతిన ఇండ్లు నిర్మించుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షి స్తూ తాగు సూచనలను సలహాలు ఇస్తున్నారు. ఇప్పటివరకు 331 ఇండ్లు మంజూరు అయితే ఇందులో 323 ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఎన్నో ఇండ్లు ఇల్లు సరిగా లేక ఇబ్బంది పడుతూ వస్తున్న పేదల కుటుంబాల వారు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో సొంత ఇంటిని నిర్మించుకుంటే ఇక తమ కష్టాలు దూరమవుతాయని భావిస్తున్నారు.

**ప్రభుత్వానికి రుణపడి ఉంటా....**



ఇల్లు లేక చాలా అవస్థలు పడ్డ.. సొంతింటి కల ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఇప్పటివరకు ఇల్లు మంజూరు కాలేదు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం వచ్చాక మా భార్య పేరు మీద ఇల్లు మంజూరు చేసింది. ఇల్లు కట్టిస్తున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటా, తొందరగా నిర్మాణం పూర్తిచేసుకుని సొంతింటిలో ఆనందంగా ఉంటాం..

**ఇంటి బిల్లు కూడా వచ్చింది.....**



గతంలో ఉన్న ఇల్లు ఇబ్బందిగా ఉండేది, ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడంతో కట్టుకున్న ఇల్లు నిర్మాణం స్లాబ్ వరకు పూర్తయి 4 లక్షలు కూడా వచ్చాయి, త్వరగా ఇల్లు పూర్తి చేసి పేదలకు ప్రభుత్వం ఇంటి నిర్ణమం అందిస్తున్న సాయం ఎంతో మేలు చేస్తుందని, మా ఎమ్మెల్యే గృహప్రవేశంకు పట్టు వస్త్రాలు ఎత్తు ఈ యాట కూడా ఇవ్వడం సంతోషదాయకం, మా ఊరిలో పోటీ పడుతున్నాము..

## బోగస్ రైతుల సృష్టికర్తలు సెంటర్ నిర్వాహకులే..!

(మొదటి పేజీ తరువాయి..)

చెల్లింపుల రైతుల వారీగా వివరాలతో క్షేత్ర స్థాయిలో గ్రామాలకు వెళ్లి విచారిస్తే రూ.లక్షల కుంభకోణం వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామంలో దాన్యం కొనుగోళ్మాల్ అస్సలు గుట్టు ఉన్నతాధికారుల ముందు విప్పేందుకు పూర్తి సమాచారంతో సిద్మౌతుండటం గమనార్హం. వడ్లు దిగుమతి చేయకపోయినా చేసుకున్నట్లు కొంత మంది మిల్లర్లు ట్రక్ షీట్లు ఇస్తాం.. అందుకు మీరు సహకరిస్తే మీ వాటాలు మీకు చెల్లిస్తామంటూ కొంత మంది మిల్లర్లు ఓ అడుగు ముందుకు వేసి రూ.లక్షల ప్రభుత్వ ధనాన్ని నొక్కేసిన అక్రమార్కులపై రాష్ట్ర సివిల్ సప్లై విజిలెన్స్ శాఖకు పూర్తి ఆదారాలతో పిర్యాదులు వెల్లడంతో ఎక్కడా విచారణ నివేధికను తప్పుదారి పట్టించినా అస్సలుకే ఎసరు వస్తుందేమోనని కొంత అలజడి సంబంధిత శాఖా అధికారుల్లో మొదలైంది. ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోళ్ల పేరిట ప్రభుత్వం రూ.వందల కోట్లను రైతులకు చెల్లిస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో బీబీనగర్, పోచంపల్లి, చౌటుప్పల్, రామన్నపేట, వలిగొండ తదితర మండలాల్లో నిర్వహించిన కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో బోగస్ రైతులను సృష్టించి వాటాల వారీగా ప్రభుత్వ ధనాన్ని ఖాజేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సదరు మండలాల పరిధిలో నిర్వహించిన కొనుగోలు కేంద్రాల్లో రైతుల వారి డబ్బుల చెల్లింపు వివరాలను గ్రామాల్లో వెల్లడిస్తే అస్సులు గుట్టు అధికారులకు ఇచ్చే అవకాశాలు పుష్కలింగా ఉన్నట్లు కన్పిస్తుంది. తప్పు మాది కాదంటే.. మాది కాదంటూ విచారణ నివేధికను ఒకరి శాఖపై మరొక్కరు నెట్టేస్తూ జాప్యం జరుగుతుంది. కొనుగోలు కేంద్రాల్లో రూ.లక్షల విలువచేసే ధాన్యంను సృష్టించి ప్రభుత్వ ధనాన్ని మింగిన నిధులను కక్కించాల్సిన అధికారులు సైతం జాప్యం చేస్తుండటంతో ఫిర్యాదు దారుల నుంచి కొంత తీవ్ర అసంతృప్తి వ్యక్తమౌతున్నట్లు కన్పిస్తుంది. ఇదిలా ఉంటే కొనుగోలు కేంద్రాలకు గన్నీ బస్తాల ఎగుమతి కాంచి మొదలుకుని ధాన్యం తూకం వేసిన బస్తాలను మిల్లులకు దిగుమతి చేసేంత వరకు సివిల్ సప్లై శాఖలో పనిచేసే కొంత మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది చేతుల్లోనే కీలకం కావడంతో ఈ అక్రమాల తతంగానికి ఆజ్యం పోసినట్లైంది. జిల్లా స్థాయిలో రూ.కోట్ల విలువచేసే ప్రభుత్వ ధనాన్ని మింగిన అక్రమార్కుల నుంచి ఎలా రికవరీ చేస్తారోనని ఆసక్తిగా జిల్లా ప్రజలు ఎదురు చూస్తున్నారు.

**మిల్లర్ల పాత్రపై విజిలెన్స్ ఆరా..**

కొంత మంది మిల్లర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యంను దిగుమతి చేసుకుని సిఎంఆర్ ఇస్తుంటే మరికొంత మంది మిల్లర్లు మాత్రం బోగస్ రైతుల పేర్లను సృష్టించిన మిల్లుల్లోకి ధాన్యం దిగుమతి చేసుకోకపోయినా తప్పుడు ట్రక్ షీట్లను సృష్టించార్న ఆరోపణలపై కూపీ లాగేందుకు అధికార యంత్రాంగం సమాయత్తమైంది. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల నుంచి దిగుమతి చేసుకున్న ధాన్యంకు ఏ మిల్లు నుంచి ఎంత సిఎంఆర్ పెండింగ్‌లో ఉందో వాటి వివరాలను సిద్ధం చేయడంతో పాటు బకాయిల సిఎంఆర్ ఇవ్వాల్సిన మిల్లుల వద్ద కనీస ధాన్యం నిల్వలు ఉన్నాయా.. వాటిని మాయం చేశారా అనే కోణంలో విజిలెన్స్ శాఖ ఆరా తీసేందుకు సిద్ధమౌతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

**ఒకే దెబ్బకు రెండు పిల్లలు..**

మిల్లుల్లోకి ధాన్యం దిగుమతి జరుగకపోయినా జరిగినట్లు కొంత మంది మిల్లర్లు కనికట్టు లెక్కలు సృష్టించిన మిల్లర్లకు ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందనంగా అటు రవాణా పేరుతో, ఇటు ధాన్యం కొనుగోలు మాయాజాలంతో రెండు చేతుల ప్రభుత్వం నుంచి నిధులు ఖాజేసే అవకాశం లభించినట్లు కన్పించింది.

**సెంటర్ ఇంచార్జీ చేతుల్లోనే పిపిఎస్ లాగిన్..**

గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించుకోవాలాంటే సదరు రైతు పండించిన పంటల వివరాలు సంబంధిత వ్యవసాయ శాఖ ఎఈఓల వద్ద వారి లాగిన్‌లో నిక్షిప్తం అయి ఉంటుంది. సదరు ఎఈఓలు అనుమతి ఇస్తేనే ధాన్యం కొనుగోలు చేసేందుకు అవకాశాలు ఉన్నాయి. ఇంతటి విలువైన లాగిన్ ఐడి, పాస్వార్డులు ధాన్యం కొనుగోలు సెంటర్ నిర్వాహకుల చేతుల్లోకి వెల్లడంతో ధాన్యం గోల్‌మాల్‌కు కేంద్ర బిందువుగా మారింది. ధాన్యం కొనుగోలు బోగస్ రైతుల పేర్లు నమోదు కావడానికి యూజర్ ఐడి, పాస్వార్డులే కారణమని ప్రధానంగా జిల్లాలో చర్చ సాగుతుంది.

## మీతో మీరే పోటీ పడాలి

**ఖమ్మం, విద్యా విభాగం జూలై 20, ప్రభాతవార్త:**

సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పక్కవారితో పోటీ పడకూడదని మీకు మీరే పోటీ పడాలని.. మీలో ఉన్న ప్రతిభను గుర్తించి దానికి అనుగుణంగా సాధన చేయాలని జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ అన్నారు. ఆదివారం ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల అటవీ పార్కులో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు నోట్ పుస్తకాలు, ఫ్యాడ్స్ , మందులు, జ్యూట్ బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. అంతకుముందు అర్బన్ పార్క్ లో చిన్నారులతో కలిసి వనమహోత్సవంలో డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ చిన్ననాటి నుండి తన తండ్రి తనను ప్రోత్సహించేవాడని, తనలోని ప్రతిభను గుర్తించుకునేందుకు తనలో స్ఫూర్తిని నింపాడని అన్నారు. తన తండ్రిలో ఉన్న పాజిటీవ్ ఆలోచనలే తనను ఈ స్థాయికి చేర్చాయని అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రి నెగిటీవ్ ఆలోచనలతో కాకుండా పాజిటీవ్‌గా ఆలోచనలు చేయాలన్నారు. అప్పుడే పిల్లలు ఏ లక్ష్యాన్ని అయినా సాధించగలరని అన్నారు.

పిల్లల్లో ఉన్న వ్యాధిని చూడవద్దని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని సిద్ధం చేయాలని సూచించారు. సమాజంలో ఐదవ ఫిల్లర్‌గా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థలాంటి సంస్థలు ఉన్నాయని, ఈ సంస్థ ప్రభుత్వం నుండి వచ్చే సాయం కోసం ఎదురు చూడకుండా పిల్లలకు సాయం చేయడం అభినందనీయమని అన్నారు. అర్బన్ పార్క్ పిల్లల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పార్క్‌లో పిల్లలు సెలవు రోజుల్లో సరదాగా గడపవచ్చని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు అటవీ శాఖ అధికారులు అం డగా నిలబడడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధ ంగా రక్తదానం చేసి తమ పిల్లల్లో ధైర్యం నింపారని అన్నారు. ఒక రోజు అర్బన్ అటవీ పార్క్‌లో పిల్లలు సరదాగా గడిపేలా అధికారులంతో కలిసి చేసిన ఏర్పాట్లకు కృతజ్ఞతలు తెలిపారు. 50 మంది చిన్నారులకు మమత మేడమ్ ఉచితంగా నోట్‌బుక్స్, ప్యాడ్స్ అందించారని, అటవీ అధికారులు భోజనాలు ఏర్పాటు చేశారని, ఇలా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం ద్వారా చిన్నారులు నిశ్చింతగా ఉంటున్నారని అన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

## గ్రామంలో అలుముకున్న విషాదం



**నల్గొండ రూరల్ జూలై 20, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ అన్నదాత మృతి చెందిన సంఘటన నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. చందనపల్లి గ్రామానికి చెందిన రైతు అమరేందర్ రెడ్డి వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందారు. మృతునికి ఒక భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతుని వారి బంధువులు గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన మృతి పట్ల మాజీ సర్పంచ్ సురిగి రమేష్ గౌడ్ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదర్శ రైతు అమరేందర్ రెడ్డి మృతి చెందిన వార్త వినగానే నేను తట్టుకోలేక పోయానని వారు గ్రామంలో అందరికీ సుపరిచితుడని అందరిని పలకరిస్తూ తలలో నాలుక లాగా ఉండేవారని వారి జ్ఞాపకాలను గుర్తు చేశారు. పగలనక రాత్రనక నిత్యం తన వ్యవసాయ క్షేత్రంలో పనులు చేసుకుంటూ జీవనం కొనసాగుస్తుండేవాడని. వ్యవసాయం అంటే అతనికి ప్రాణం ఎప్పుడు చూసినా వ్యవసాయ పనులు చేసుకుంటూ చుట్టుపక్కల వారిని పలకరిస్తూ తన పనులో తాను నిరుగ్నమయ్యేవారని ఇలాంటి గొప్ప వ్యక్తి మన మధ్యన లేకపోవడం బాధాకరమన్నారు. కానరాని కరెంటు వారిని కాటు వేయడం మేము ఇంకా జీర్ణించుకోలేకపోతున్నామని మీరు కలిసినప్పుడల్లా ఎంతో ఆప్యాయంగా పలుకరించిన మాట తీరు ఎప్పటికీ మా గుండెల్లో పదిలంగానే ఉంటాయని వారు ఎక్కువగా గ్రామ అభివృద్ధి గురించి మాట్లాడేవారని వారి కుటుంబానికి ఆ దేవుడు అండగా ఉండాలని కోరుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యుల అనుమతితో లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు.

# అమ్మా సల్లంగా చూడమ్మా..

# శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 20*



ఆషాఢ మాసం ఆదివారం కా వడంతో సాగర్ హిల్‌కాలనీ, ఫైలాన కాలనీల్లో బోనాల సందడి నెలకొంది. భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వరకు బోనాలతో పాటు ఫలహార బండ్లు, తొట్టెల, అమ్మవారి శకటాలతో పాటు పోతురాజుల విన్యాసాలు, డప్పువాయిద్యాల మధ్య భారీ ఊరేగింపుతో వచ్చి దేవతలకు నైవేద్యం సమర్పించారు హిల్‌కాలనీ డౌన పార్కు ముత్యాలమ్మ ఆలయం, బుద్ధవనం భవానీ ఆలయం వద్ద, ఫైలాన కాలనీ పోచమ్మ ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. అమ్మ చల్లంగా దీవించు అంటూ.. ఆదివారం నందికొండ మున్సిపాలిటీ 9వ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు ప్రతి ఏటా ఆషాఢ మాసంలో అంగరంగ వైభవంగా నిర్వహించే బోనాల పండుగ ఈ సంవత్సరం కూడా కన్నుల పండుగగా జరిగింది. పట్టణంలోని పలు కాలనీల వాసులు హాజరై బోనాలను ఊరేగింపుగా తీసి, అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కోరిన కోరికలు తీర్చే పేరున్న ముత్యాలమ్మ కాళికమ్మ దేవాలయాల్లో భక్తులు దర్శనం చేసుకుని కానుకలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాజరై బోనమెత్తి అమ్మవారికి హారతి అందించారు. పాడి పంటలతో రైతులు, తాలూకా, పట్టణ ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండేలా అమ్మవారి అనుగ్రహం ఉండాలని కోరారు. బోనాల పండుగలో పట్టణ నాయకులు, ప్రజలు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంతో

# నిరుపేదలకు వరం

**: మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సీఐ సతీష్ రెడ్డి**



**హాలియా: జూలై 20, ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరంతో నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందని హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ,హాలియా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి లు అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్ లో నల్గొండ నిమ్స్ హాస్పిటల్, హాలియా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ట్రో, లివర్, సర్జరీల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. శిబిరంలో 600 మంది కి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, రోగులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫైబ్రో లివర్ స్కాన్ , అల్ట్రా సౌండ్ స్కాన్ తదితర వైద్య పరీక్షలను నిర్వహించారు. ఆదిత్య కేర్ ఎండి. డాక్టర్ నులక రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, లయన్స్ క్లబ్ బాధ్యులు చిట్టిపోలు యాదగిరి, నులక వెంకట్ రెడ్డి, నిమ్మల లక్ష్మారెడ్డి వీరమల్ల శ్రీనివాస్, పేలపూడి బాలకృష్ణ, సక్రూనాయక్, చీదళ్ల లింగయ్య, డాక్టర్లు కీర్తి రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, పాల్వాయి వెంకటరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నీరజ, సుధా, అంకుర్, శ్రీనివాస్, రిక్కల దనుంజయరెడ్డి, చెన్ను వీరారెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పరామర్శ

**హాలియా, ప్రభాతవార్త, జూలై 20:** అనుముల మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు అలుగుల బ్రహ్మారెడ్డి కుటుంబ సభ్యులను నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇటీవల వారి తల్లి నర్సమ్మ మృతి చెందగా ఆదివారం ఆమె చిత్రపటానికి కులమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి కూడా వారిని పరామర్శించారు. వారి వెంట మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఆంగోతు భగవాన్ నాయక్, రాజప్రసాద్, ఎస్ పెద్దిరెడ్డి నాగిరెడ్డి రెక్కల కొండారెడ్డి రాజేందర్ రెడ్డి అలుగుల వెంకట్ రెడ్డి, రామాంజిరెడ్డి, అలుగుల రమణారెడ్డి, ఉడుతూరు కోటిరెడ్డి మట్టారెడ్డి వెంపటి శ్రీనివాస్ కోట నాగిరెడ్డి సజ్జల గోవిందరెడ్డి పల్లె శ్రీనివాస్ రెడ్డి మన్నూరు రామచందర్ గోవర్ధన్ అలుగుల కృష్ణారెడ్డి గోవిందరెడ్డి చెన్ను వెంకటరెడ్డి కోడుమూరు వెంకటరామిరెడ్డి బచ్చు లుకేందర్ రెడ్డి ఉన్నారు.



# పంగ వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి

# నివాళులర్పించిన ఎమ్మెల్యే.

**హాలియా, ప్రభాత వార్త, జులై 20:** హాలియా మున్సిపాలిటీకి చెందిన పంగా వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా మరణించ డంతో సాగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్ర శేఖర్ రెడ్డి , నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, త్రిపురారం మండలం పార్టీ అధ్యక్షులు బుచ్చి రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు, పీ బి శ్రీనివాస్, బూడిద గోవిందు, కుటుంబ సభ్యులు బంధు మిత్రులు తదితరులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*తిరుమలగిరి జూలై 20 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఈదులపల్లి తండా వశిష్ట స్కూల్ క్రాసింగ్ వద్ద ఆదివారం నాడు మధ్యాహ్నం సమయం లో తిరుమలగిరి శివారులో సూర్యాపేట్ జనగాం హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతుడు అయిన అంబటి కృష్ణ. వయస్సు 37 సంవత్స రాలు, నివాసం చిన్న పడిశాల, అడ్డగూడూరు మండలం, యదాద్రి భోనగిరి జిల్లా తన మోటారు సైకల్ గిబి 30 ఏ 8605 నంబరు గల ఫ్యాషన్ ప్రో వాహనం పై వెళుతూ వేగంగా బైక్ నడపటం వల్ల అదుపు తప్పి రోడ్డుకు కుడి వైపున రక్షణ కోసం యేర్పాటు చేసిన మెటల్ క్రాస్ కి ఢీ కొట్టటం వల్ల ఛాతీ కి బలమైన రక్త గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయినాడు. ఇట్టి ప్రమాదం పై మృతుని తల్లి అంబటి సవిత్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ సమ్మేళనం..

**23 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు**

*గరిడేపల్లి,జూలై 20, ప్రభాతవార్త :*



గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200102 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 23 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు. ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా వివిధ రంగాలలో ఉన్నత స్థితిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో నాటి అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు రాజ్యాధికారం దిశగా

# ముందుకు సాగాలి.

*మఠంపల్లి జులై 20 ప్రభాతవార్త:*



బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగినప్పుడే ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతారని పలువురు బీసీ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో బీసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా బీసీ సమన్వయ కమిటీని 20 మంది సభ్యులతో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలు ఆర్థికంగా సామాజి కంగా రాజకీయంగా ఎదిగినప్పుడే బీసీ సామాజిక వర్గాలకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు కొద్దిమంది జనాభా ఉన్న అగ్రకుల నాయకులు బీసీలను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారన్నారు ఇప్పటికైనా బిసి కులాలు ఒకటి కావాలని పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో కంటూ లక్ష్మయ్య మల్లికంటి కృష్ణ వల్లపు దాసు మహేష్ జాల కిరణ్ కర్నే వెంకటేశ్వర్లు భద్రం రాజు రామారావు వీరబాబు నాగేశ్వరరావు జోష్ శ్రీను వెంకటేశ్వర్లు లక్ష్మణ్ పెద్ద సంఖ్యలో బిసి నాయకులు పాల్గొన్నారు

# ఎడమ కాలువ లిఫ్టు రైతులు పోరాటాలకు సిద్ధం కావాలి

**కోదాడ , జూలై 20, ప్రభాతవార్త :**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ లిఫ్టుల నిర్వహణ సక్రమంగా లేనందున ఆయకట్టు క్రింద రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్లో రెండు రోజులపాటు జరిగే కోదాడ డివిజన్ సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడవకాలవ పైన ఉన్న చిన్న, పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్లు కలిసి మొత్తం 54 ఉన్నాయని , 80 వేల ఎకరాలు ఆయకట్టుకు నీరందించే లిఫ్టుల నిర్వహణ ప్రభుత్వం చేపటాల్సింది పోయి రైతులకు అప్పజెప్పడం సరైంది కాదన్నారు .అనేక సంవత్సరాలుగా ఉన్న యంత్రపరికాలు ,. మోటర్లు , ట్రాన్స్ఫార్మర్లు కాలువలు శిథిలావస్థకు చేరటంతో లిఫ్ట్ ఇరిగేషన్ల నిర్వహణ రైతులకు భారంగా మారిందన్నారు. ప్రభుత్వం నిర్వహణ లేని



కారణంగా మూలబడిపోయాయని, వాటి నిర్వహణ రైతులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు , ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ బాధ్యత, సిబ్బంది వేతనాలు వెంటనే చెల్లించి లిఫ్టులు స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లిఫ్ట్ రైతులు ఆందోళన బాట పట్టవలసి వస్తుందని వారు హెచ్చరించారు . అనంతరం పార్టీ, ప్రజాసంఘాల నిర్మాణం అంశాలను నమ్మాది వెంకటేశ్వర్లు బోధించగా రెండు రోజులు జరిగే శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా కోదాడ పట్టణ సిపిఎం కార్యదర్శి ఎ న్ . వ ఋ తా ్ య ల ు వ్యవహరించగా ఈ శిక్షణా తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమట్ల వెంకటేశ్వరరావు , సిపిఎం చిలుకూరు కోదాడ. అనంతగిరి.మండల కార్యదర్శిలు నాగటి రాములు, అలసగాని బ్రహ్మయ్య , రాపోలు సూర్యనారాయణ, నాయకులు వీణపల్లి వెంకటేశ్వరరావు, వి.నారాయణ, దాసరి శీను, కర్ణకోటి నవీన్, జి మరియన్న, గద్దపాటి కిరణ్ ,సాదే కోటేశ్వరావు , కబీర్ దాస్ తదితరులు పాల్గొన్నారు

# దొడ్డ నారాయణరావు ఆశయాలు సాధిస్తాం

**అనంతగిరి జులై 20 ప్రభాత వార్త:**

ఉమ్మడి నల్లగొండ జిల్లా సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి,తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధులు దొడ్డ నారాయణరావు ఆశయాలు సాధిస్తామనీ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్ర ంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద దొడ్డ నారాయణరావు మృతి పట్ల సిపిఐ మండల అధ్యక్షుడు ఎర్రసాని రవి ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు సిపిఐ పార్టీ బలోపేతానికి దొడ్డా నారాయణరావు చేసిన సేవలను స్మరించారు.ఈ సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి సంతాపం తెలియజేశారు.తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించాలని



చెప్పారు. నిరాడంబరంగా కమ్యూనిస్టు కార్యకర్తగా అనేక పదవులు అనుభవించిన,తుది శ్వాస వరకు అనేక ఆటుపోటులు ఎదురైన,జైలు జీవితం గడిపిన ఎర్రజెండా విడవకుండా నేటి తరం కమ్యూనిస్టులకు ఆదర్శంగా నిలబడ్డాడని అన్నారు.చిలుకూరు ఎంపీపీగా జడ్పిటిసిగా అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి నికరంగా కృషి చేశారని గుర్తు చేశారు.ఆయన మరణం ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటుని చెప్పారు.అనేక ప్రజా సమస్యలపై ఉభయ కమ్యూనిస్టు పార్టీలుగా పోరాడమని గుర్తు చేశారు.వారి కుటుంబ సభ్యులకు సీపీఐ జిల్లా కమిటీ ప్రగాఢ సానుభూతి,తీవ్ర సంతాపం ప్రకటిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షుడు డేగ వీరన్న, మండల కేంద్రం మాదే సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నాగభద్రం, మండల రైతు సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు, హాయ్ కార్యదర్శి లాల్, శాంతినగర్ గ్రామ శాఖ కార్యదర్శి వీరబాబు, అనంతగిరి కార్యదర్శి మైబు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావం తో పనిచేసినప్పుడే గుర్తింపు

**మునగాల జులై 20ప్రభాతవార్త**

అంకితభావం తో పనిచేసినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు పొందుతారని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు.మునగాల గ్రంధాలయ అధికారిగా విధులు నిర్వహించి గత నెల జూన్ 30వ తేదీన పదవీ విరమణ పొందిన దేవ బత్తిని లలితాదేవి కి ఆదివారం స్థానిక గ్రంథాలయ ఆడిటోరియం లో మునగాల గ్రామస్తు ల ఆధ్వర్యంలో పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల లో పుట్టి పెరిగిన లలితాదేవి తన స్వగ్రామంలోని శాఖా గ్రంధాలయానికి ప్రభుత్వ అధికారిగా తన బాధ్యతలను పరిపూర్ణం గానిర్వర్తించారన్నారు. గ్రంథాలయానికి దాతల సహకారంతో



సౌకర్యాలను ఏర్పాటు చేసి జిల్లాలోనే మునగాల గ్రంధాలయాన్ని అభివృద్ధి పథంలో ఉంచడంలో ఆమె కృషి అభినందనీయమన్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు సమాజ హితం కోసం ఆమె ఎంతగానో పరితపించార ని ఆమె అందించిన సహకారం కృషి ఫలితంగానే ఆమె సారధ్యంలో శాఖ గ్రంధాలయం లో చదువు కున్న 30 మంది నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. అనంతరం ఆమె ను విశ్రాంత ఉద్యోగులు మునగాల గ్రామ పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, నిరుద్యోగ యువకులు, విద్యార్థులు పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తాడువాయి పిఎసిఎస్ చైర్మన్ తోగరు. సీతారాములు, విశ్రాంత కేఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి.శంకర్,విశ్రాంత ప్రధానోపాధ్యాయులుఒరుగంటి .రవి, శాఖమూడి అప్పారావు, దేవరం వెంకటరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి. నాగిరెడ్డి, రాయపూడి. వెంకటనారాయణ, సుంకర. అజయ్ కుమార్, ఉప్పుల. యుగేందర్ రెడ్డి, చిల్లంచర్ల. ప్రభాకర్, కాసర్ల .రామన్న, గంధం. సైదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్ కు జాతీయస్థాయి అవార్డు

**అనంతగిరి జులై 20 ప్రభాత వార్త:**

మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ కొండపల్లి క్రాంత్ కుమార్ కు జాతీయస్థాయి అవార్డుకు ఎంపికయ్యారు.ఆదివారం విజయవాడలో వైఎంకె అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే మాస్టర్స్ ఎంపిక పోటీల్లో క్రాంతి కుమార్ కు జాతీయస్థాయి మాస్టర్ అవార్డును సినీ నటుడు కరాటే కింగ్ భానుచందర్ చే తు ల మీ ు ద ు గా అందుకున్నారు.తెలంగాణ ఆంధ్ర ఒరిస్సా కర్ణాటక నాలుగు రాష్ట్రాల నుండి 400 మంది మాస్టర్లు పాల్గొన్నట్లు క్రాంతి కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ కోదాడ



నియోజకవర్గ పరిధిలో కరాటే అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు క్రాంతి కుమార్ కు జాతీయస్థాయి అవార్డు వరించడం పట్ల పలువురు కరాటే మాస్టర్లు,విద్యార్థులు,పాఠశాలల కరస్పాండెంట్లు అభినందించారు.

## కోదాడ వార్త



## సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు

**నడిగూడెం, జూలై 20, ప్రభాతవార**

్త:మండలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది చర్యలు చేపట్టింది. వర్షాలు కురుస్తుండడంతో కొత్తనీరు చేరింది. దీంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామాల్లో తిరుగుతూ వ్యాధులు దరిచేరకుండా చర్యలు చేపట్టారు. వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. వీధుల్లో నీరు నిల్వ ఉండకుండా, దోమలు పుట్టకుండా చూసుకోవాలని సూచనలు ఇస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు కూడా సీజనల్ వ్యాధుల విషయంలో జాగ్రత్తలు చేపట్టారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. వీధుల్లో ఉన్న గుంటల్లో నీరు నిల్వ ఉండకుండా చూస్తున్నారు. వీధులను ఎప్పటికప్పుడు శుభ్రం చేపిస్తున్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని వైద్య సిబ్బంది అంటున్నారు. దోమ కాటుకు జ్వరాల బారిన పడే అవకాశం ఉండడంతో దోమలు పుట్టకుండా చూసుకోవాలని సూచిస్తున్నారు. మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం, నడిగూడెం, సిరిపురం, వల్లపురం, రామాపురం, రత్నవరం, శ్రీరంగాపురం, తదితర గ్రామాలలో ఒకవైపు వైద్య సిబ్బంది మరోవైపు గ్రామపంచాయతీ కార్యదర్శులు, అధికారులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## డ్రమ్ సీడర్ పద్ధతిలో సాగు



**నడిగూడెం, జూలై 20, ప్రభాతవార్త:**

మండలంలోని రత్నవరం గ్రామంలో రామిని నర్సిరెడ్డి అనే రైతు డ్రం సీడర్ పద్ధతిలో వరి సాగు చేపట్టారు. వానాకాలం సీజన్లో 5 ఎకరాల వ్యవసాయ భూమిలో డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారా సాగు చేశారు. విత్తనాల కాస్ట్, నర్సరీ యాజమాన్యం, నాట్లు వేసే ఖర్చులు ఉండవు. పెట్టుబడి కూడా తగ్గుతుంది. నేరుగా విత్తనాలను చల్లినట్లు నర్సిరెడ్డి తెలిపారు. పెన్పాడు మండలం చీదేళ్ల గ్రామానికి చెందిన కూలీలతో డ్రమ్ సీడర్ ద్వారా విత్తనాలను చల్లారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందవచ్చు అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఈ పద్ధతిని రైతులు అవలంబిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. పెట్టుబడి తక్కువ అవుతున్న నేపథ్యంలో బహితంగము ముందుకొస్తున్నారు.

## ఆగస్టు 3న బోనాలు..

**కోదాడ జూలై 20 ప్రభాతవార్త:**

ఆగస్టు మూడవ తేదీ ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ



నిర్వహిస్తున్నట్టు ముత్యాలమ్మ దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం దేవాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో బోనాల పండుగను నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం రెండవ ఆదివారం బోనాల పండుగను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులను తీర్చుకోవాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో దేవాలయ కమిటీ సభ్యులు రైతు కమిటీ సభ్యులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమం

*బీబీనగర్, జూలై 20 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామంలో బిఆర్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విదానాన్ని, ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెల్లడానికి ఈ జ..నమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని, సామాజిక న్యాయం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించినప్పుడే సాధ్యం అవుతుందని అన్నారు. అంబేద్కర్ తన జా..నంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారు అన్నారు. నేటి యువత మహనీయుల అడుగు జాడల్లో నడవాలని అన్నారు . ప్రజలందరూ ఈ జా..నమాల కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొనాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్, కొండమడుగు ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగల్ల బాబు, మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి , పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎంఆర్పిఎస్ బీబీనగర్ మండలం మాజీ అధ్యక్షులు చిన్నగల్ల అశోక్ ,దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్



బుశపాక మల్లేశ్, దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులు మంద శ్రీశైలం, దేవస్థాన కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కడెం సాయిప్రసాద్, మాజీ వార్డు సభ్యులు మోల్గరం బాల్ నర్సింహ, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మంద ఉప్పలయ్య, కాడిగల్ల భూపాల్, బొడ్డు శివ బాబు, మంద భాస్కర్, ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగ స్వామి, నాయకులు, బొడ్డు భాస్కర్, ఎడ్ల బాబు, మంద ఆనంద్, మోల్గరం భరత్, మోల్గరం బంటి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

*రామన్నపేట, జూలై 20 ప్రభాతవార్త*

నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష యమని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. మండలంలోని శోభనాద్రిపురం, లక్ష్మాపురం ,కొత్తగూడెం, నీర్నముల గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన విధంగా హామీలను అమలు చేసే దిశగా అడుగులు వేస్తుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, నాయకులు గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గుత్తా నర్సిరెడ్డి, అప్పం లక్షీ మ్నర్సు, వనం చంద్రశేఖర్, గోదాసు పృథ్వీ రాజు, ఉన్న జగన్మోహన్, మాజీ ఎంపిటిసి ఎండి రెహన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు పార్టీలకతీతంగా అందుతాయి

*రామన్నపేట ,జూలై 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ , కళ్యాణ లక్షి మ్ర షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,ఎన్ ఎఫ్ బి ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం స్థానిక జేపీ ఫంక్షన్ హాల్ లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేయనున్నట్లు వలిగొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులందరూ హాజరై కొత్త రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజి రెడ్డి, పున్న రమేష్, జినుకుల ప్రభాకర్, పున్న జగన్మోహన్, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, ఎండి జమీరుద్దీన్, కూనూరు కృష్ణ, ఎండి అక్రమ్ తదితరులు ఉన్నారు.




## హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

*భువనగిరి రూరల్ జులై 20 ప్రభాతవార్త :*

చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంపుకై మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ తెలిపారు. భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెంలో సోమవారం గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశంల నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 22న భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు సంఘం శ్రేణులు, ఇతర సామాజిక పింఛన్ దారులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్లను 6 వేలకు, వృద్ధులు, వితంతువులు, గీతా కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలలకు పెన్షన్లను 4 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహాగర్జన ఉద్యమానికి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, వికలాంగుల హక్కుల ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గడ్డం ఖాసిం, జిల్లా అధ్యక్షుడు గోగుల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఐక్యతకు బ్రహ్మకుమారీల కృషి గొప్పది

## శాంతి స్థాపనలో పీఆర్ ప్రతినిధులు కీలకం

## పబ్లిక్ రిలేషన్స్ రాష్ట్ర సదస్సులో వక్తల పిలుపు

*బీబీనగర్, జులై 20 ప్రభాతవార్త:*

సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఐక్యత, విశ్వసనీయత పెరిగినప్పుడే శాంతిపూర్వకమైన అభివృద్ధి సాధ్యమవుతుందని వక్తలు పిలుపునిచ్చారు. సామాజిక ఐక్యతను పెంచడానికి బ్రహ్మ కుమారీలు కుల మతాలకు అతీతంగా చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలోని బ్రహ్మ కుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్లో ఆదివారం పబ్లిక్ రిలేషన్స్ పై రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సులో తెలుగు రాష్ట్రాలు, జంట నగరాల నుంచి పీఆర్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్లోబల్ పబ్లిక్ రిలేషన్స్ ఫోరం, బ్రహ్మ కుమారిస్ సంయుక్త ఆధ్వర్యంలో శాంతి, ఐక్యత, విశ్వసనీయత కోసం పబ్లిక్ రిలేషన్స్" అంశం మీద సెమినార్ నిర్వహించారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్ ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ ప్రపంచ దేశాల మధ్య, సమాజంలోని వర్గాల మధ్య, కుటుంబంలోని వ్యక్తుల మధ్య విశ్వసనీయత లోపించినప్పుడు అశాంతి ఏర్పడుతుందని, ఇలాంటి తరుణంలో ఆధ్యాత్మికత ద్వారా పాజిటివిటీని పెంచితే శాంతి, సామరస్యత నెలకొంటాయని అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ ప్రతినిధుల్లో నైతికత, విశ్వసనీయత ఉన్నప్పుడు వృత్తి లో రాణించగలుగుతారని పాఠక్ చెప్పారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రపంచం మొత్తం వసుదైవ కుటుంబం అనే భావనతోనే పని చేస్తోందని, బ్రహ్మకుమారీలు కూడా ఇదే లక్ష య్ంతో కృషి చేస్తుండటం అభినందనీయమని అన్నారు. సదస్సుకు నేతృత్వం వహించిన బ్రహ్మ కుమారిస్ మీడియా వింగ్ వైస్ చైర్ పర్సన్ బి. కె. సరళ మాట్లాడుతూ పీఆర్ ప్రతినిధులు వృత్తిలో ఆధ్యాత్మిక, నైతిక





విలువలను జోడించినట్లయితే సమాజంలో ఐక్యత, సామరస్యత, ప్రశాంతత వృద్ధి చెందుతాయని చెప్పారు. ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థల్లోని అన్ని విభాగాల మధ్య ప్రేమపూర్వక సంబంధాలను నెలకొల్పటంలో పబ్లిక్ రిలేషన్స్ ప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తారని, వీరు వ్యక్తిగత స్థాయిలో శాంతిని కలిగి ఉన్నప్పుడే సంస్థలో కూడా శాంతిపూర్వకమైన అభివృద్ధిని చూడగలుగుతారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా రాజయోగ శిక్షణ ద్వారా బ్రహ్మకుమారీస్ ప్రత్యక్షంగా శాంతిని నెలకొల్పే సేవలు అందిస్తున్నారని, అందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ సంపాదకుడు వై. బాబ్జి మాట్లాడుతూ టెక్నాలజీ, కృత్రిమ మేధ కారణంగా మానవ సంబంధాలు తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో సమాజంలోని వ్యక్తుల్లో, వ్యవస్థల్లో శాంతిని పెంపొందించే బాధ్యత పీఆర్ ప్రతినిధుల పై ఉందన్నారు. బ్రహ్మకుమారీలు నేర్పే రాజయోగ ధ్యానం వృత్తిలో ఎదురయ్యే అన్ని రకాల సవాళ్లను పరిష్కరించే సమర్థతను పెంచుతుందని, ఆధ్యాత్మిక రంగంలో బ్రహ్మ కుమారీల సేవలు సాటిలేనివని చెప్పారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు లక్ష మ్ణ్ మాట్లాడుతూ యుద్ధాలు జరుగుతున్న దేశాల్లో కూడా బ్రహ్మ కుమారీస్ శాంతిని పెంచే సేవలు అందిస్తున్నారని కొనియాడారు. నిరంతరం ఒత్తిడితో నిండిన మీడియా, పీఆర్ రంగంలోని వ్యక్తులకు బ్రహ్మకుమారీల శిక్షణ అద్భుతంగా సహాయపడుతుందని చెప్పారు. సమాజంలో సవాళ్లు, సంక్లిష్టతలు పెరుగుతున్న తరుణంలో శాంతి సామరస్యతలను కాపాడే కీలకమైన బాధ్యత పీఆర్ రంగంపై ఉందని బ్రహ్మ కుమారిస్ మీడియా వింగ్ చైర్మన్ రాజయోగి బి. కె. కరుణా భాయ్ మోంట్ అబూ నుంచి ఆన్ లైన్ ద్వారా మాట్లాడారు. సైలెన్స్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి.కె. రాజకుమారీ ప్రాక్టికల్ ధ్యానం అనుభూతి చేయించగా, బి.కె. సునీత పీ.ఆర్.ఓలు పాజిటివిటీ లేదా పరమాత్మ రిలేషన్ ఆఫీసర్స్ గా భావించుకుంటే శాంతిని పెంపొందించగలరని సూచించారు. పీఆర్ రంగంలో అత్యుత్తమ సేవలకుగాను బ్రహ్మ కుమారీస్ అందించే గోల్డెన్ ట్రయాంగిల్ పురస్కారాలను అజిత్ పాఠక్, బాబ్జి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందీ మిలాప్ చీఫ్ ఎడిటర్ ప్రకాష్ జైన్, పీఆర్ఎస్ఐ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గిరి, తెలంగాణ అఫ్ సెట్ ప్రింటర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, అనింది త ముఖర్జీ, బి. కె. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# గీత వృత్తిలో ఉపాధికి,ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



చండూరు,20జూలై,ప్రభాతవార్త: లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి వృత్తిలో ప్రమాదాలు నివారించేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములతు,వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం అన్నారు.ఆదివారం చండూరు మండల కేంద్రంలోని శీలా అనసూర్య శంకర్‌రావు ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభలకు సంఘం సీనియర్ నాయకుడు చాపల మారయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ రాష్ట్రంలో 5లక్షల మంది గీతవృత్తిపై ఆధారపడి జీవనంసాగిస్తున్నారని,వారి కుటుంబాలకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.బడా పెట్టుబడిదారులు తయారు చేస్తున్న లిక్కర్,కోకో కోలాలాంట శీతల పానియాలవల్ల కల్లు అమ్మకాలు పడిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసేఈ పానియాలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఖజానా నింపుకోవడానికి ప్రోత్సహిస్తున్నాయని అన్నారు.సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న మాట్లాడుతూ కొంతమంది వ్యాపారులు కల్లు కల్తీ చేస్తున్నారనే నెపంతో కల్లుపైనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వృత్తిదారులందరికీ కాటమయ్యకిట్లు ఇవ్వాలని,పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని,నల్లగొండ జిల్లాలోనే నీరా ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని,నీరా కేఫ్ టెండర్‌వేసి,దానిద్వారా ఆదాయం వచ్చే కల్లుగీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని అన్నారు.ఆగష్టు 2నుండి 18వరకు అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రలను జిల్లాలోనేకాకుండా అన్ని మండల కేంద్రాలు,గ్రామాల్లో చైతన్యయాత్రలు జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో వృత్తిసంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం,తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, సంఘం సీనియర్ నాయకులు చాపల మారయ్య,రాష్ట్ర నాయకులు పామనగుండ్ల అచ్చాలు, ఉప్పల గోపాల్,గీత కార్మిక సంఘం నాయకులు జెర్రిపోతుల ధనుంజయ,మొగుదాల వెంకటేశం,చిట్టిమల్ల లింగయ్య,అయితగోని మల్లేష్‌గౌడ్,వేముల లింగస్వామి,సొసైటీ అధ్యక్షులు నకిరికంటి భిక్షమయ్య,బోయపల్లి శంకరయ్య,గుణగంటి యాదయ్య, పడసబోయిన యాదగిరి,పెద్దగాని నరసింహ,బొమ్మరగోని నరసింహ,తందార్‌పల్లి యాదయ్య, దేశిడి వెంకన్న,పడసబోయిన రామస్వామి,ఈరటి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ యువచైతన్య సైకిల్‌యాత్ర కరపత్ర ఆవిష్కరణ



గట్టుప్పల్,20జూలై,ప్రభాతవార్త: మాదక ద్రవ్యాలు,ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్న యువతను చతైన్యపరిచే లక్ష్యంతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) చేపట్టిన యువచైతన్య సైకిల్‌యాత్రను విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కట్ట లింగస్వామి పిలుపునిచ్చారు.ఈ నెల 24న నకిరేకల్‌నుండి ప్రారంభమై ఆగష్టు 2న మిర్యాలగూడవరకు కొనసాగుతుందని తెలిపారు.యాత్రకు సంబంధించిన కరపత్రాలను గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. దేశ యువత పలు వ్యసనాలకు బానిసలవుతూ అసాంఘిక దిశగా వెళుతున్నారని,గంజాయి,డ్రగ్స్,ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు యువతను మింగేస్తున్నాయని వీటిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.వాటిని ప్రచారం చేస్తువారిపై పిడియాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాజీవ్ యువవికాసం పథకం తక్షణమే ప్రారంభించాలని, నిరుద్యోగ సమస్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు టేకుమట్ల కృష్ణ,ఉపాధ్యక్షుడు రావుల వెంకన్న,పరగోని నితిన్,వ్యకాస కార్యదర్శి కర్నాటి సుధాకర్,రైతుసంఘం అధ్యక్షుడు ముస్కు బుచ్చిరెడ్డి,చేనేత కార్మికసంఘం రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకటేశం,డివైఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు కర్నాటి యాదయ్య,సిఐటియు నేత చంద్రయ్య, చేనేత నాయకులు జెల్లా శ్రీను,చెరుపల్లి సత్తయ్య,కృష్ణయ్య,శశి,తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య రాజకీయ రణభేరిసభను విజయవంతం చేయాలి



చింతపల్లి,20జూలై,ప్రభాతవార్త: హైద్రాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో ఆగష్టు 3వ తేదీన నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయాలని చింతపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో రణభేరికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం,హక్కులసాధనకోసం రణభేరీ నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్రంలో అన్ని మండలాలనుంచి ఆర్మవైశ్యులు పెద్దసంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.జనాభాప్రాతిపదికన వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు స్థానికసంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముచ్చర్ల యాదగిరి,కొర్వి గిరి,దాచేపల్లి మధు,వంగాల రమేష్,కొర్వి రాధాకృష్ణ,కొమిరిశెట్టి వినోద్,ఆగుతోట జంగయ్య,కుంచకూరి రాము, తేటుపల్లి కిషోర్,బచ్చు సురేష్,కొమిరిశెట్టి సురేష్,సముద్రాల నగేష్,ఆగీరు రవి,వీరమళ్ల యాదయ్య,ఉప్పల సత్యనారాయణ,తదితరులు ఉన్నారు.

## మార్కొండేయ స్వామి దేవస్థాన నిర్మాణం ప్రారంభం



గట్టుప్పల్,20జూలై,ప్రభాతవార్త: గట్టుప్పల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివభక్త మార్కొండేయస్వామి దేవస్థాన నిర్మాణ పనులు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.కార్యక్రమాన్ని మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం,ఆలయ నిర్మాణకమిటీ అధ్యక్షుడు ఇడం భాస్కర్,దేవస్థాన అధ్యక్షుడు అవ్వరి శ్రీనివాస్‌లు ప్రారంభించారు. భక్తుల ఆధ్యాత్మిక ఆశయాలను నెరవేర్చేలా ఈ ఆలయం త్వరితగతిన పూర్తవుతుందని, గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని తెలిపారు.గ్రామస్తుల సహకారంతో ఆలయనిర్మాణం వేగంగా పూర్తికావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలిసంఘం అధ్యక్షుడు నామని జగన్నాథం,పురణమతం విద్యాసాగర్,జెల్ల షణ్ముఖి,విడం వెంకటేశం,పున్న కిషోర్,జెల్ల సూర్యకంతం,నామని వెంకటేశం,గడ్డం కృష్ణయ్య,సామల యాదయ్య,చేరుపల్లి ఆంజనేయులు,చిలుకురి అంజయ్య,నారని జగన్,పున్న ఆనంద్,రాపోలు మర్కొండయ్య,జెల్ల శ్రీనివాస్,జెల్ల మరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

మర్రిగూడ,20జూలై,ప్రభాతవార్త: మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు ఇరిగి మల్లయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు.అతని అంత్యక్రియల నిమిత్తం శ్రీ నిలకంఠ రామస్వామి దేవస్థాన చైర్మన్ రాపోలు యాదగిరి రూ.20వేలు,మాజీ సర్పంచ్ సబితరెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా చిట్యాల యాదగిరిరెడ్డి,చెరుకు లింగంగౌడ్,మోర నరసింహ,ఉడతల యాదయ్య,తదితరులు ఉన్నారు.







## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నేతలు



మునుగోడు జూలై 20 ప్రభాత వార్త మండల కేంద్రానికి చెందిన మిర్యాల మధుకర్ వినోదల ఏకైక కుమార్తె మిర్యాల శ్రీకరిని నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఆదివారం మండల కేంద్రంలోని పిఆర్ఆర్ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, మునుగోడు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న తదితరులు హాజరై చిన్నారి శ్రీకరిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు వివిధ పార్టీల నేతలు, మధుకర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## 2035 వరకు సీఎం అని చెప్పడం సరికాదు

..కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు.

.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవేదన సరైనదే

..మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్యాల వెంకన్న



మునుగోడు జూలై 20 ప్రభాత వా ర్త తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఒక సంచలనాత్మక వ్యాఖ్య – "నేనే 2035 వరకు సీఎం" –పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తుందని ఆదివారం ఒక ప్రకటన ద్వారా మునుగోడు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్యాల వెంకన్న ధ్వజమెత్తారు. ఈ వాక్యాలపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవేదన సరైనదే అని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఇది అభద్రత, అసత్యం, పార్టీ విధానాలకు విరుద్ధమని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఒక జాతీయ పార్టీ. ఇలాంటిది "నేనే బాసు, నేనే సీఎం 2035 వరకు" అనే విధంగా స్వీయప్రశంసలు చేయడం, పార్టీ శ్రేణులను నిరుత్సాహపరిచే ప్రకటనలు చేయడం, గతంలో పాటించిన విలువలకు భిన్నంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీ లో ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపుకు శ్రమించిన విషయం అధిష్టానం మరిచిపోయిందని అన్నారు.భువనగిరి ఎంపీ స్థానాన్ని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్న స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆ హామని పాటించకుండా కొందరు నేతలు ధృతరాష్ట్ర పాలనను కొనసాగించడం నిక్కర్షైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బాధాకరంలో ఉంచిందని అన్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను కాపాడాలని, ముఖ్యమంత్రి చేసిన 2035 వ్యాఖ్యలపై స్పష్టత ఇవ్వాలని, రేవంత్ రెడ్డి తక్షణమే మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పార్టీకి అంకితమైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు.ఇదే జరిగితే ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని, 2025 వరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నిలబడుతుందని, 2028, 2033లో కూడా కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చింతపల్లి,20జూలై,ప్రభాతవార్త: అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఆదివారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.నసర్లపల్లి నుండి చింతపల్లికి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పట్టుకుని డ్రైవర్‌ను విచారించగా,ఇసుక రవాణాకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :**

గుండ్రాంపల్లి గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు సీపీఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఆదివారం చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగా కాకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలలో పారదర్శకత ఉండాలన్నారు. అర్హులైన పేద ప్రజలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, దరఖాస్తు చేసుకున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు ఇంకా పింఛన్లు మంజూరు కాలేదని వీరిపై ప్రత్యేక దృష్టి సారించి మంజూరు చేయించాలని కోరారు. గుండ్రాంపల్లి నుంచి వెల్లంకికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయమై, కంకర పైకి తేలిపోయిందని, దీని వల్ల ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం కాలువపై నిర్మించిన కల్వర్టు వద్ద రోడ్డు నిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో



కోల్పోయిన డ్రైనేజీని నిర్మించి, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా శాశ్వత పరిష్కారం చూపా లన్నారు. వెంటనే ఆయా పనులను ప్రారం భించి పూర్తిచేసేలా అధికారులను ఆదేశించాలని విన్న వించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులు, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, గ్రామశాఖ సహాయ కార్యదర్శి సీమ అంజయ్య, నాయకులు పానుగుళ్ల శివ, జిల్లా లింగస్వామి, బూస సాయికృష్ణ, బొడిగె లింగస్వామి, గోపగోని శేఖర్, సీమ వెంకటేశం, బుస్సు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్జీమండీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల

**చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :**

తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన బోనాల మహోత్సవాలు నగరంలో ఘనంగా కొనసాగు తున్నాయి. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం సబ్జీమండీ ప్రాంతంలోని ప్రసిద్ధ మహంకాళి అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ అర్చకుల నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని కోరు కుంటున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం దేవతలను ప్రార్థించడం మన సంప్రదాయాల్లో భాగమని, ముఖ్యంగా తెలంగాణ ప్రజల జీవితాల్లో





బోనాల ఉత్సవాలు విశిష్టతను కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షుడు పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, తాళ్లవెల్లంల మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, జులై 20, ప్రభాతవార్త :** గతంలో పేదలకు ఇళ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు కూడా తమ సర్కారే ఇస్తున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ, గుండ్రాంపల్లి, వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో ఆదివారం లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కూడా ఆ పార్టీ ఇవ్వలేదని, ఎంతోమంది ఆశతో ఇండ్ల కోసం ఎదురు చూసి విసిగిపోయారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. విడతల వారీగా ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇస్తామన్నారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు గృహాలను నిర్మించుకోవాలని, సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. ప్రజాపాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లకే ఉచిత గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల అకౌంట్లలో జమ చేసి ప్రజాప్రభుత్వం చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించిందని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే, మరింత అభివృద్ధి సాధిస్తామని తెలిపారు.



ఈకార్యక్రమాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జయలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, కంచర్ల వెంకట్ రెడ్డి, పోకల దేవదాసు, జనగాం రవీందర్ గౌడ్, బట్టు అయిలేష్, నమ్ముల విజయ్ కుమార్, బోయపల్లి వెంకన్న, నీలకంఠం లింగస్వామి, మేడి కృష్ణయ్య, సుర్కంటి వెంకట్ రెడ్డి, రేగులగడ్డ నర్సింహ, బొంతల అంజిరెడ్డి, దేశబోయిన మల్లమ్మ, అద్దెల లింగారెడ్డి, ఆవుల సుందర్, పాలకూరి వెంకన్న, వలిగొండ సత్యనారాయణ, దుబ్బ కుమారస్వామి, బండ గిరిజ అంజయ్య, అంతటి నర్సింహ గౌడ్, బత్తుల మల్లేష్, చెరుకు స్వామి, పంతంగి రంగారావు, ఆవుల రమేష్, రుద్రారపు శ్రీను, చీమల వీరేశం, ఎదుళ్ల అజిత్ రెడ్డి, దోర్నాల రామచంద్రం, గోలి గణేష్, బత్తుల శారద, వలిగొండ సోమయ్య, బాజ నర్సింహ, మామిడి నగేష్, గోపగోని నర్సింహ, బుస్సు శ్రీను, బుస్సు మధుసూదన్, దేశపాక మధు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రాణ దాతలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 20*



కేతేపల్లి మండలం కోర్లపహాడు గ్రామం నీరు పేద కుటుంబానికి చెందిన ఎడ్ల సైదులు కి పెళ్లి అయ్యి 4 సం.కూతురు ఉంది సెంట్ భూమి లేదు, ఉండటానికి చిన్నపాటి రేకుల ఇంట్లో జీవనం సాగిస్తున్న క్రమంలో లివర్ సంబంధించిత వ్యాధితో బాధపడుతూ, కిడ్నీలు కూడా పాడు అయి పోయిన సైదులు నీ నల్గొండ లోని నవ్య హాస్పిటల్ లో వైద్యం చికిత్స అందిస్తున్నారు ప్రస్తుతం వెంటిలేటర్ మీద ప్రాణాపాయ స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారు ఉన్న ఇల్లు కూడా అమ్మి ట్రీట్మెంట్ అందిస్తున్నారు ఆపన్నహస్తం కోసం మన ప్రాణ దాతలు ఫౌండేషన్ నీ సంప్రదించగా మానవతా దృక్పథంతో స్పందించి పదివేల రూపాయలు రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ, ఈ కార్యక్రమంలో ప్రాణ దాతలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేరుగుమల్ల రాజ్, కోర్లపహాడ్ సర్పంచ్ ఎడ్ల రమేష్, ఎంపీటీసీ ఎడ్ల ప్రవీణ్, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి....!!

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 20*



ఈ రోజు కేతేపల్లి గ్రామంలో ప్రస్తుతం వానాకాలం సాగుచేస్తున్న పత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి శ్రీ పురుషోత్తం పరిశీలించటం జరిగింది. ప్రస్తుతం పత్తి పంట విత్తనాలు వేసి 4560 రోజుల దశలో ఉంది, బెట్ట పరిస్థితిని అధికమించుటకు ప్రత్తి పంట పెరుగుదలకి 19:19:19 లేదా 13:0:45 లాంటి పోషకాలను లీటర్ నీటికి 10గ్రాములు చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలి ప్రస్తుత వర్షాలను ఉపయోగించుకొని ఎకరాకు 25కిలోల యూరియా మరియు 20కిలోల పొటాష్ ఎరువులను వేయాలి, అదేవిధంగా రైతు సోదరులు ప్రత్తి విత్తిన 20,40,60,80 రోజులలో 25 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ కలిపి నాలుగు సార్లు వేయాలి, అదేవిధంగా ప్రత్తిలో రసం పీల్చు పురుగుల నివారణకు ఏసీట్ఫ్ 1.5గ్రా లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లేదా ఏసీటమీప్రిడ్ 0.2 గ్రా. లేదా థయోమిథగ్జామ్ 0.2 గ్రా. లేదా ఫిప్రోనిల్ 2.0 మి.లీ. లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ చేయాలి, ఈ క్షేత్ర పర్యటనలో ఏవో పురుషోత్తం, రైతులు మున్నా సౌడయ్య, సందీప్, కాసాని చంద్రయ్య, శివ, సైదులు పాల్గొన్నారు.

# గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**చండూరు రూరల్, 20జూలై, ప్రభాతవార్త:**

చండూరు మండలంలోని దుబ్బగూడెం(ఉడతలపల్లి) గ్రామానికి చెందిన గీత కార్మికుడు చిలుముల కృష్ణయ్య తండ్రి కొండయ్య ఆదివారం వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా, ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు అతనిని చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి లేబర్ కార్డులు ఇవ్వాలి..

.. ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ..



**నల్లగొండ, ప్రభాతవార్త జూలై 20 :** రాష్ట్రంలో భవన, ఇతర నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, దరఖాస్తు చేసుకున్న అర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులకు లేబర్ కార్డులను వెంటనే అందించాలని ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ (ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయం) లో ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (బి ఓ సి ఐ ఎఫ్ టి యు అనుబంధం) నలగొండ పట్టణ ముఖ్యుల సమావేశం తాలూకా ఎంకన్న అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొంగరాల నరసింహ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది కార్మికులు భవన నిర్మాణ రంగం లో పనిచేస్తున్నారని, వారికి సంక్షేమ బోర్డు ద్వారా అందించాల్సిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు ఇవ్వాల్సిన పథకాలను కనీసం లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం కల్పించి వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు ప్రభుత్వమే పూర్తిగా భరించాలని కోరారు. సాధారణ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద మరణాలకు 10 లక్షల వరకు సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మహిళా కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని తెలిపారు. వారికి హెల్త్ కార్డులు, పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో ప్రభుత్వమే 150 రోజుల వరకు రోజువారి కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ..నల్గొండ పట్టణ కమిటీని ఎన్నుకు న్నారు. పట్టణ అధ్యక్షు లుగా: బుట్టి సైదులు, ఉపాధ్యక్షులుగా వల్కి శంకర్, ప్రధాన కార్య దర్శిగా తాలూకా వెంకన్న, సహాయ కార్యదర్శిగా గోలి మల్లేష్, కోశాధికారిగా మందడి శేఖర్ రెడ్డి, సభ్యులుగా తీగల ఆంజనేయులు, పోత పాక మధు, కుమార్, కొత్తపల్లి గణేష్, కత్తుల దొరబాబులను ఎన్నుకున్నారు.

# యువతరం సాహిత్యంలో రాణించాలి

డా. నందిని సిధారెడ్డి



**నల్గొండ టౌన్ జులై 20, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలో ని యుటిఎఫ్ భవన్ లో తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో సాహిత్య మేళ నిర్వహించబడింది. ఉదయం 10 గంటలకు యువ కవి సమ్మేళనం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ4 జిల్లా వ్యాప్తంగా డిగ్రీ /పీజీ విద్యార్థులు (30) కవులు సభలో కవితా పఠనం చేశారు. మధ్యాహ్నం సెషన్ లో సాహిత్య సదస్సు జరిగింది. తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో కవి రచయిత తెలంగాణ సాహితి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.మహమ్మద్ హసేన రాసిన కవితా సంపుటి ఖినువ్వే ఒక సమూహం ను డా.నందిని సిధారెడ్డి ఖి డా.ఏనుగు నరసింహారెడ్డి గార్లు ఆవిష్క రించారు. అనంతరం ఈ సదస్సులో " వర్తమాన పరిస్థితులు రచయితల స్పందన" అనే అంశంపై వక్తగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు డా. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ.. సమాజాన్ని అధ్యయనం చేయకుండా కవిత్వం రాయడం వల్ల సరైన కవిత్వం రాదని కాబట్టి యువకులు సమాజంలోని అనేక విషయాలపై దృష్టి సాధించాలని అక్షరాన్ని ఆయుధంగా మార్చుకొని సమాజాన్ని సంస్కరించడానికి తమ వంతు కర్తవ్యం నిర్వహించాలని అన్నారు. మరో అంశం " శ్రీశ్రీ మహాప్రస్థానం పుస్తక పరిచయం " పై కవి రచయిత మహబూబ్ నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డా.ఏనుగు .. నరసింహ రెడ్డి.. మాట్లాడుతూ.. మహాప్రస్థానం పుస్తక పరిచయంపై మాట్లాడుతూ.. మహాప్రస్థానం యువకులకు లాంగ్ మార్చ్ లాంటిదని, కుల మత ఎల్లలు దాటి శ్రామిక జన సమూహంగా భారీ ఉద్యమించినప్పుడే సమ సమాజం వస్తున్నదని అదే శ్రీ శ్రీ కళని ఆ కలని ఆశయాన్ని అక్షయకరించి జలపాతం లాంటి ధ్వనితో గేయాలు రాసి ప్రజల చేతికి ఆయుధంగా అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మట్టి కవి డా.బెల్లి యాదయ్య మాట్లాడుతూ.. ఈ సభకి ఎక్కువగా యువకులు రావడం వల్ల ఇలా ఎందుకు రాయాలి ఎలా రాయాలి ఈ వస్తువుని ఎలా తీసుకోవాలి తెలియజేస్తూ తెలియజేశారు. డా.పగడాల నాగేందర్ మాటా ్లడుతూ.. యవ్వనంలో యువకులు ప్రథమంగా రాసేది ప్రేమ కవిత్వమేనని ఆ తర్వాత అది సామాజిక విలువల వైపు తీసుకెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.నర్రా ప్రవీణ్ రెడ్డి, బాల సాహితీవేత్త పుప్పాల కృష్ణమూర్తి, పేరుమాళ్ల ఆనంద్, ఏభూషి నరసింహ, బైరెడ్డి కృష్ణా రెడ్డి, యోగా గురువు మాదగాని శంకరయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, యన్. బీమార్జున్ రెడ్డి ,సృజన సాహితి ప్రధాన కార్యదర్శి డా.సాగర్ల సత్తయ్య, తెలంగాణ సాహితి జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు గోపి కృష్ణ, కార్యదర్శులు పుప్పాల మట్టయ్య, బండారు శంకర్, టి. ఉప్పలయ్య, పగిడిపాటి నరసింహ, గేర నరసింహ, ఆందోజు నాగభూషణం, దాసరి ప్రభాకర్, దాసరి శ్రీరాములు పాల్గొన్నారు. అనంతరం యువకవులను ముఖ్య అతిథులు జ్ఞాపిక, మహాప్రస్థానం పుస్తకాన్ని బహుకరించి సత్క రించారు. అనంతరం సాహితి సదస్సులో ప్రముఖ సామాజిక సేవకులు డా. అదంకి కృష్ణమాచార్యులు గార్లను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. యువ కవి సమ్మేళనంలో కవితా పఠనం సందర్భంగా ఉత్తమ కవితలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ నగదు బహుమతులను అందజేసి సత్కరించారు.

# ఆశాడంలో ప్రకృతి వైద్యం గా గోరింటాకు


*హుజూర్‌నగర్ రూరల్, జూలై 20, ప్రభాతవార్త*

మహిళలకు ప్రకృతి వైద్యంలా గోరింటాకు పనిచేస్తుందని హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో మహిళలు ఆషాడ మాసం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో పాల్గొన్న మహిళలకు గోరింటాకు ప్రాముఖ్యత ను వివరించారు. అనాది కాలం నుండి మన సంస్కృతిలో గోరింటాకు పెట్టుకోవడం సాంప్రదాయం గా వస్తుందని అన్నారు. కార్యక్రమంలో మహిళలు మంత్రి ప్రగడ లక్ష్మమ్మ, సురభి మంగమ్మ, యరగాని లక్ష్మి, యరగాని వెంకమ్మ, బాలబోయిన నాగమణి, మాడుగుల పద్మ, యరగాని రమణ, మాడుగుల నాగలక్ష్మి, యరగాని ఉషా, మాడుగుల పద్మ తదితరులు పాల్గొన్నారు.




# టేకుమట్ల బంగారు మైసమ్మ తల్లి దేవాలయానికి వడి బియ్యం కార్యక్రమం

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 20*



ఓం నమశ్శివాయ శ్రీ మాత్రే నమః సహస్రదుర్గ మన అమ్మ మనసారే మనసారా ధర్మో రక్షిత రకితః వనిత శక్తి ఈరోజు ఉదయం అలువాల సాంబయ్య ధనమ్మ వారి ఇంటి నుండి ఒడి బియ్యం టేకుమట్ల బంగారు మైసమ్మ తల్లి దేవాలయం కి వడి బియ్యం తీసుకువెళ్లడం జరిగింది. చీర సారే ఒడి బియ్యం పసుపు కుంకుమ అమ్మవారికి సమర్పించడం జరిగింది ముఖ్యఅతిథిగా కనుక దుర్గ గుడి చైర్మన్ బ్రహ్మదేవర పద్మ. అధ్యక్షురాలు రావిరాల కవిత, కార్యదర్శి చల్లరామ, కోశాధికారి మూడుదుడ్ల వెంకటలక్ష్మి, మిరియాల రజిత, సూదిని విజయ, బోనాల లక్మి, ఎర్ర ఝాన్సీ, బొబ్బిలి సరిత, కొండ సుజాత, మిరియాల ప్రభ, కరంకోటి రమ, సూదిని మాలతి, కొండ పద్మ ,పొనుగోటి లక్ష్మి ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు తదుపరి తీర్థ ప్రసాదాల స్వీకరించారు.




# ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలి

ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పూజలు



**చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :** సమాజంలో ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన కొలువైన శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సందర్శించారు. ఆయన తన తండ్రి గుంటకండ్ల రామచంద్ర రెడ్డి, కుమారుడు వేమన్ రెడ్డితో కలిసి స్వామివారి సన్నిధికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ పురోహితుడు వల్లూరి నిఖిల్ శర్మ పూజా కార్య క్రమాలు నిర్వహించి, జగదీశ్ రెడ్డి కుటుంబానికి వేదాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మాజీ మంత్రికి శాలువా కప్పి సన్మానించారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు బీజేపీ నాయకుల వినతి



*చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం ఆగ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు స్థానిక బీజేపీ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గుత్తేదారు సంస్థ తొలగించిన బస్ షెల్టర్, సర్వీస్ రోడ్డుకు అనుకుని ఉన్న మురుగుకాల్వల పునర్నిర్మాణం పనులు చేపట్టక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గుండ్రాంపల్లి నుంచి వెల్లంకి వరకు రోడ్డు గుంతలు ఏర్పడి, పైకప్పు కంకర తేలిపోయి ప్రయాణానికి ప్రమాదకరంగా మారిందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు. అదేవిధంగా రాకపోకల పరిమాణాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించాలని సూచించారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ నాయకులు బొడిగె లక్ష్మయ్య గౌడ్, బుస్సు నర్సింహ, పెద్దగోని అంజన్ కుమార్ గౌడ్, మైళ్ల పరమేష్, గరిషె లింగస్వామి తదితరులు ఉన్నారు.

# సొంతింటి కల సాకారమైన వేళ

**సంతోషం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు.. 331 ఇండ్లు మంజూరు.. 323 పనులు మొదలు. వికలాంగులకు 50 బస్తాల సిమెంటు,**

*ఆలేరు, జులై 20 ప్రభాతవార్త*

ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నిజమవుతుంది. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టినప్పటి లబ్ధిదారులో ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తుంది,ఆలేరు మండలానికి ఇప్పటివరకు 331 ఇండ్లు మంజూరు చేయగా, 323 మంది లబ్ధిదారులు ప్రారంభించుకున్నారు.ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పలుచోట్ల ఇంటి నిర్మాణ పనులు భూమి పూజ చేశారు. వికలాంగులకు, అతిపేద కుటుంబాలకు 50 బస్తాల సిమెంటును అందజేసి గృహప్రవేశం సమయంలో పట్టుబట్టలు పెడతానని ప్రభుత్వ బీర్ల ఐలయ్య ప్రకటించారు. ఇండ్ల నిర్మాణ వేగవంతం.... పేదలకు సొంతింటి నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం ప్రవేశపెట్టింది. మండలంలో ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులను చకచకా చేస్తున్నారు. పేదల సొంతింటి కల నెరవేరుతుండడంతో లబ్ధిదారుల ముఖంలో చిరునవ్వులు చింతిస్తున్నాయి. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి అధికారులు మంజూరు పత్రం అందజేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలేరు మండలం లో 16 గ్రామాలు ఉన్నాయి, ఇందులో ఇండ్లు మంజూరు చేసి లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. తరగతిన ఇండ్లు నిర్మించుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షి స్తూ తాగు సూచనలను సలహాలు ఇస్తున్నారు.

ఇప్పటివరకు 331 ఇండ్లు మంజూరు అయితే ఇందులో 323 ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఎన్నో ఇండ్లు ఇల్లు సరిగా లేక ఇబ్బంది పడుతూ వస్తున్న పేదల కుటుంబాల వారు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో సొంత ఇంటిని నిర్మించుకుంటే ఇక తమ కష్టాలు దూరమవు తాయని భావిస్తున్నారు.

***ప్రభుత్వానికి రుణపడి ఉంటా... కళ్లెం రామ్ నరసయ్య. మంతపురి.***

. ఇల్లు లేక చాలా అవస్థలు పడ్డ.. సొంతింటి



కల ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఇప్పటివరకు ఇల్లు మంజూరు కాలేదు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం వచ్చాక మా భార్య పేరు మీద ఇల్లు మంజూరు చేసింది.



***ఇంటి బిల్లు కూడా వచ్చింది.. . సోప్పోజు వరమ్మ. మంతపురి***

తొందరగా నిర్మాణం పూర్తి చేసుకుని సొం తింటిలో ఆనందం



గా ఉం టాం.. ఇంటి బిల్లు కూడా వచ్చింది..... గతం లో ఉన్న ఇల్లు ఇబ్బం దిగా ఉండే ది, ప్రభుత్వం ఇందిర మ్మ ఇల్లు ఇవ్వడం తో కట్టుకున్న ఇల్లు నిర్మాణం స్లాబ్ వరకు పూర్తయి 4 లక్షలు కూడా వచ్చాయి, త్వరగా ఇల్లు పూర్తి చేసి పేదలకు ప్రభుత్వం ఇంటి నిర్ణమం అందిస్తున్న సాయం ఎంతో మేలు చేస్తుందని, మా ఎమ్మెల్యే గృహప్రవేశంకు పట్టు వస్త్రాలు ఎత్తు ఈ యాట కూడా ఇవ్వడం సంతోషదాయకం, మా ఊరిలో పోటీ పడుతున్నాము..

## కుమ్మరి సంఘం బలోపేతానికి కృషి చేయాలి



*ఆలేరు జులై 20 ప్రభాతవార్త*

కుమ్మరి సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఆలేరు మండల కుమ్మరి సంఘం కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కో కన్వీనర్ కొరుటూరు ఉపేందర్ లు అన్నారు. ఆదివారం ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరి సంఘం సాంప్రదాయాలకు నిలయంగా ఉండాలని ఐక్యంతో ఉన్నప్పుడు అభివృద్ధి సాధ్యమవుతుందని యువత నేతృత్వ లక్షణాలను ప్రోత్సహించి మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్న కల నెరవేరిందని ఇది మన సమాజాన్ని కొత్త శకం ప్రారంభమైందని ,సాయి గూడెం గ్రామ శాఖ అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు సంగం గ్రామ అభివృద్ధికి కుల ఐక్యతకు యువత భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. అనంతరం సాయి గూడెం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా గంగ దారి పరమేష్, ఉపాధ్యక్షుడిగా గంగాధరి సాయికిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దరిపెల్లి ప్రవీణ్ కుమార్, గంగ దారి సత్తయ్య, గంగాధరి మహేందర్ ,గంగాధరి పరమేష్, గంగాధరి శ్రవణ్ కుమార్, గంగదారి మల్లేష్, గంగదారి శివకుమార్ ,గంగాధరి శ్రీకాంత్, పాల్గొన్నారు

## బహిరంగ సభను విజయవంతం చేయాలి



*ఆలేరు జులై 20 ప్రభాతవార్త*

ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునుర్ వీరేశం అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఈనెల 22న నిర్వహించే బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో చెక్క వెంకటేష్, రాచకొండ జనార్ధన్, మొరిగాడి చంద్రశేఖర్, పద్మ సుదర్శన్, గొట్టిపాముల రాజు, కేమిడి ఉప్పలయ్య, ఇక్కిరి సహదేవ్, అంజిబాబు, బాంబే రవి, కటకం నరేందర్, ఎలగందుల సురేష్, ప్రభాకర్, సముద్రాల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# ద్రవ జీవామృతం తో భూసారం పెరుగుతుంది

*' నడిగూడెం, జూలై 20, ప్రభాతవార్త:*

ద్రవ జీవామృతం తో భూసారం పెరుగుతుందని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్. మొలగూరి గోపయ్య (గోపి) తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ వరి సాగు పనుల్లో బిజీగా ఉన్నారు. కొందరు రైతులు వరి విత్తనాలు వెద జల్లుతున్నారు, ఇంకా కొందరు రైతులు నారు మడుల దశలో ఉన్నాయి. ఇంకా కొందరు రైతులు నాట్లు వేస్తున్నారు. కాబట్టి ఇప్పటి నుండే ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా జీవామృతం వాడాలన్నారు. ఈ దశలో ఎలాంటి రసాయన ఎరువులు ఉపయోగించకుండా మీ కుటుంబ ఆరోగ్యం కోసం ఒక పెద్ద మడి లేదా అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. నేలలో సారం పెరగాలంటే తప్పనిసరిగా జీవామృతం వాడాలి. ఈ జీవామృతం వాడడం వలన నేల సారం



పెరగడం తో పాటు పంట రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. నాణ్యమైన పంట దిగుబడి వస్తుంది. ఖర్చు కూడా ఉండదన్నారు. జీవామృతం తయారు చేసే విధానానికి కావలసిన పదార్థాలను ఉపయోగించాలన్నారు.200 లీటర్ల నీరు పట్టే డ్రమ్ లో నీటిని నింపాలి.5 లీటర్ల దేశీ ఆవు మూత్రం,2 కిలోల తాజా ఆవు పెండ,ఒక కిలోల పాత బెల్లం లేదానాలుగు తాటి పండ్లుఒక కిలోల పప్పుల పిండి పిడికెడు పుట్ట మట్టిపై వన్నీ డ్రమ్ లో కలపాలి. ఉదయం ఒక సారి సాయంత్రం ఒకసారి సవ్య దిశలో కలియ తిప్పాలి. 48 గంటల తర్వాత అంటే 2 రోజులకు మనకు కావాల్సిన జీవామృతం తయారు అవుతుంది.తయారు ఐన ద్రవ జీవామృతం ద్రావణాన్ని నేలకు నీటి ద్వారా పట్టించాలి. ఈ జీవామృతం నేలలోని నేలకి ఉపయోగ పడే సూక్ష్మ జీవులకు ఆహారంగా ఉపయోగ పడుతుంది. ఆ సూక్ష్మ జీవులు నేలలో సేంద్రియ కర్బన శాతం పెంచెందుకు దోహద పడతాయి. ఇలా పంట కాలంలో నాలుగు నుండి ఐదు సార్లు సార్లు పైగా వాడితే నేలలో సేంద్రియ కర్బన శాతం పెరుగుతుంది. అలాగే పంటపై కూడా పిచికారీ చేయవచ్చు. నేల ఆరోగ్యంగా ఉంటుంది. పంట ఆరోగ్యంగా వస్తుంది అన్నారు.

# పాడిపంటలతో వర్ధిల్లాలి

*కోదాడ, జూలై 20, ప్రభాతవార్త:*

వర్షాలు సమృద్ధిగా కురిసి కోదాడ పరిసర ప్రాంతాలు పాడిపంటలతో వర్ధిల్లాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఆకాంక్షి ంచారు ఆదివారం పట్టణంలోని బొడ్రాయి మాతకు వర్షాలు కురవాలని ఆశిస్తూ పట్టణవాసులు నిర్వహించిన జలాభిషేక కార్యక్రమంలో పాల్గొని బొడ్రాయి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పరిసర ప్రాంతాల ప్రజలు వ్యవసాయ రంగం పైననే ఎక్కువగా ఆధారపడి ఉన్నారన్నారు ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులతో ఇప్పటివరకు సక్రమంగా వర్షాలు కురియకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు వర్షాలు సమృద్ధిగా కొరయడం కోసం బొడ్రాయి అమ్మవారికి జలాభిషేక కార్యక్రమం నిర్వహించడం శుభసూ చకం అన్నారు. ఈ కార్యక్రమంలో వంగవేటి రామారావు ,పడిమరి వెంకటనారాయణ ,పడిమరి నారాయణ రావు, గరిణె శ్రీధర్,



ఉమామహేశ్వరీ, ఇమ్మడి రమేష్ సంధ్య ,గాథం శెట్టి శ్రీను ,వెంపటి ప్రసాద్ , సాయి ,యర్రా శ్రీనివాసరావు, మహాకాలి సత్యనారా యణ, హుస్సే న్రావు.హైమ, కొండూరి మాధవి, వేంపటి రమా, స్వాతి, గరినే అనుపమ పాల్గొన్నారు.

## భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు

*నడిగూడెం, జూలై 20, ప్రభాతవార్త:*

జిల్లాలో గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాల కు పక్కా భవనాల నిర్మాణానికి గాను నిధులు మంజూరు అయ్యాయి. 20 గ్రామపంచాయతీ భవనాలకు, 19 అంగన్వాడి కేంద్రాలకు రూ. 6.28 కోట్లు ప్రభుత్వము విడుదల చేసింది. ఒక్కొక్క గ్రామపంచాయతీ పక్కా భవన నిర్మాణానికి 20 లక్షలు, అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి 12 లక్షల రూపాయలు చొప్పున మంజూరయ్యాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు కావడంతో భవనాల నిర్మాణానికి స్థలాలను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. కొంతకాలంగా అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. సొంత భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ఇబ్బందులు తొలగనున్నాయి. జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు ఉండగా 306 గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు ఉన్నాయి. మిగిలిన గ్రామపంచాయతీలు అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. జిల్లాలో 1209 అంగన్వాడి కేంద్రాలు కేంద్రాలకు మాత్రమే పక్క భవనాలు ఉన్నాయి. మిగిలినవి ప్రభుత్వ పాఠశాలల్లో, అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె చెల్లించాలంటే ప్రభుత్వానికి ఆర్థిక భారం పడుతుంది. పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించేలా భవనాలను నిర్మించనున్నారు. దీంతో ఇబ్బందులు తొలగనున్నాయి. సంవత్సరాల తరబడి అద్దె చెల్లిస్తుండడంతో అదనపు భారం పడగా కొద్ది రోజుల్లో భారం తగ్గనుంది.

## నిందితుల రిమాండ్

*నడిగూడెం, జూలై 20, ప్రభాతవార్త:*

16 సంవత్సరాల మైనర్ బాలికకు ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి మోసం చేసిన కేసులో ఖమ్మం జిల్లాకు చెందిన 24 సంవత్సరాల యువకుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. యువకుడికి సహకరించిన మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# సొంత ఇంటి స్థలంలోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి

*మిర్యాలగూడ. జులై 20 ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో నిబంధనలు సడలించి సొంత ఇంటి స్థలంలోని ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారిలో చాలామందికి ఇంటి స్థలం తక్కువగా ఉండటం వల్ల నిర్మాణం చేయలేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు పరిశీలించి సొంత ఇంటి స్థలానికి అనుమతులు మంజూరు చేయాలన్నారు. నాగార్జునసాగర్ ఎగువ కృష్ణ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో నాగార్జునసాగర్ నీటిమట్టం 565 అడుగులకు చేరిందని, సాగర్ ఆయకట్టు ప్రాంతానికి వెంటనే సాగునీటిని విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల



కార్యదర్శి అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్, మహిళా నాయకురాలు దాసర్ల దుర్గమ్మ, పద్మ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వల్లంపట్ల వెంకన్న, రాజేశ్వరి తదితరులున్నారు.

## లబ్ధిదారులే ప్రచారకర్తలుగా పని చేయాలి

*మిర్యాలగూడ. జులై 20 ప్రభాతవార్త:*

ప్రజా పాలన ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను పొందుతున్న లబ్ధిదారులే ప్రచార కార్యకర్తలుగా పనిచేసి ఆ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని మాడుగులపల్లి. అడవి దేవులపల్లి మండలాల్లో 18 నెలలు 18 పథకాలు 18 రోజులు అనే కార్యక్రమంలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను గడపగడప కు తీసుకెళ్లి లబ్ధిదారులకు వివరించాలన్నారు. అర్హులైన ప్రతి వారికి రాజకీయాలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు తదితర



పథకాలు నిరంతరం కొనసాగుతాయని అవి అందని లబ్ధిదారులు ఆందోళన చెందవలసిన పనిలేదన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని వారికి తమ సమస్యలు తెలియజేసి పరిష్కారం. ప్రభుత్వ పథకాలను వివరించడంలో విఫలమైతే అది ప్రభుత్వానికి మంచిది కాదన్నారు.

## సంక్షేమ పథకాలే ప్రచారస్త్రాలు

*మాడుగులపల్లి, జులై 20 పభాతవార్త:*

పాలన లో, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను పొందుతున్న లబ్ధిదారులే ప్రచార కార్యకర్తలుగా పనిచేయాలని, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి 18 నెలలు 18 పథకాలు 18 రోజులు అనే కార్యక్రమంలో భాగంగా, మాడుగులపల్లి మండలం లోని, భీమన పల్లి, కల్వలపాలెం, పాముల పాడు, కుక్కడం గ్రామాలలో, ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను గడపగడప కు తీసుకెళ్లి లబ్ధిదారులకు వివరించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఇందిరమ్మ



ఇండ్లు,రేషన్ కార్డులు తదితర పథకాలు నిరంతరం కొనసాగుతాయని మాట్లాడారు.కార్యక్రమం లో అయన వెంట పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులున్నారు.

## వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా

*.సూర్యాపేట జులై 20 ప్రభాతవార్త:*



బేతెస్థ మినిస్ట్రీస్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం సూర్యాపేట స్థానిక ఖాసింపేట 4వ వార్డులో బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు పాస్టర్ రాజేష్ లివింగ్ హోప్ చర్చ్ హైదరాబాద్ పాల్గొని దేవుని వాక్యాన్ని బోదించారు అనంతరం పాస్టర్ సిహెచ్ శ్యామ్ ప్రసాద్ సువార్త చర్చ్ కో ఆర్డినేటర్ ఆంధ్ర !! తెలంగాణ మరియు బిషప్ యం పి హెచ్ యస్ మోజెస్ బేతెస్థ మినిస్ట్రీస్ జ్యోతిర్మయుడు అద్భుత స్తుతి గీతాలు పాటల బుక్ ప్రతిష్ట చేసి ప్రారభించారు. అనంతరం వెయ్యి మంది భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా మాట్లాడుతూ ఎన్నో శ్రమల మధ్యలో అన్నో అద్భుతాలు చేసి ఈ 18 సంవత్సరాలు కాపాడిన యేసు క్రీస్తూ దేవాతి దేవునికి కృతజ్ఞతలు తెలియపర్చుచున్నాము అనీ అన్నారు.ఈ కార్యక్రమం లో చార్లెట్ హోం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్,పాస్టర్ గుగులోత్ బాలాజీ నాయక్, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,పాస్టర్ యం రూబెన్పాస్టర్ కొండేటి లాజర్,పాస్టర్ జీడీ సుందర్,పాస్టర్ వరికుప్పల మత్తయి, రెవ.బొక్క ఏలీయా రాజు, రెవ.డి.జాన్ ప్రకాష్, యడవెల్లి బిక్షం,యేసుపాదం, తీతు, పేతురు, యాకోబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



*సూర్యాపేట టౌన్, జులై 20, ప్రభాతవార్త*

:పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ క్లబ్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని విశ్రాంతి సీనియర్ సివిల్ జడ్జి డి. నరసింహచార్యులు డిఇఓ శేష గాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రతినెల మూడవ ఆదివారం నిర్వహిస్తున్న గ్రీన్ వాక్ కార్యక్రమంలో భాగంగా కుప్పి రెడ్డి గూడెం నందు చేతి సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పర్యావరణం వల్ల జరుగు అనర్థాలను రాబోయే తరాలకు తమ బాధ్యతనుగ్రీన్ క్లబ్ ట్రస్ట్ గుర్తు చేయడం అభినందనీయం అన్నారు. గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్ మాట్లాడుతూ ఇంటి నుండి సెల్ ఫోన్ తో పాటు చేతి సంచిని తీసుకువెళ్లడం మర్చిపోవద్దు అని ప్రతి ఒక్కరు ప్రకృతిని గౌరవిస్తూ గాలి ,నీరు ఆహారాన్ని కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పనస వసంత్ సహకారంతో ప్రతి ఇంటింటికి చేతి సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట కిరణ్ శశిధర్ గుండా కిరణ్, తల్లాడ రామచంద్రయ్య, సోమా హేమమాలిని, బహు రోజు ఉపేంద్ర చారి, రావిరాల సురేందర్, కొత్త మల్లికార్జున్, నెల్లుట్ల వెంకట్, ముప్పారపు విజయలక్ష్మి ్మ, డాక్టర్ అలేఖ్య, తోట స్వాతి, ఉపాధ్యాయులు నిర్మల విజయ గ్రామ ప్రజలు పాల్గొన్నారు..




## యూరియా కొరత నివారించాలి

*మిర్యాలగూడ. జులై 20 ప్రభాతవార్త*



పంట సాగు ప్రారంభం అయినందున రాష్ట్రములో యూరియా కొరత నివారించాలని ఏ ఐ కే ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వస్కుల మట్టయ్య, పెద్దారపు రమేష్ లు ఆదివారం కోరారు. ఈ మేరకు అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర ప్రతినిధులు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి యన్ రెడ్డి హంసరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, పోతుగంటి కాశి, కిరణ్, ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## సైదులు మృతి పార్టీకి తీరని లోటు

*త్రిపురారం.ప్రభాతవార్త:*



మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు ఏఎంసీ డైరెక్టర్ కూరపాటి సైదులు మృతి పార్టీకి తీరని లోటని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం నిడమనూరు ఏఎంసీ చైర్మన్ అంకతి సత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి తీవ్ర అనారోగ్యంతో శనివారం ఆకస్మికంగా మృతి చెందిన సైదులు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదులు మృతి తనకు వ్యక్తిగతంగా, పార్టీకి తీరని లోటని పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసిన ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, మాజీ ఎంపీటీసీ అంబటి రాము, అమరేందర్ రెడ్డి, వెంకన్న , కనగంటి మారయ్య తదితరులు ఉన్నారు.

## సంఘం బలోపేతానికి కృషి చేస్తా అధ్యక్షులు వెంకన్న

*మిర్యాలగూడ. జులై 20 ప్రభాతవార్త:*

ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారి సమస్యలపై పోరాడుతామని మిర్యాలగూడ పట్టణం 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ రజక సంఘం నూతన అధ్యక్షులు కొమర్రాజు వెంకన్న అన్నారు. ఆదివారం నూతన కమిటీని ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కుచ్చేస్తానన్నారు. ఉపాధ్యక్షులుగా రెబల్లీ సైదులు, దోమలపల్లి నాగయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తపేట రవి, సహాయ కార్యదర్శిగా ఖమ్మంపాటి వెంకట్, కోశాధికారి భూషరాజు నాగయ్య, సభ్యులు రాచూరి, బిక్షం, పాతనబోయిన వెంకటయ్య, పగిళ్ల కాశయ్య, దూదిగామ పిచ్చయ్య, వడ్డెబోయిన సురేష్, మునుకుంట్ల కృష్ణ, అంజి, పగిళ్ల రామకృష్ణ, పగిళ్ల నరేష్, పెండ్యాల శ్రీను, దోమలపల్లి కోటయ్య ను ఎన్నిక చేసినట్లు తెలిపారు.తమ వర్గంతో పాటు ఇతర బడుగు బలహీన ప్రజల సమస్యలపై, అభివృద్ధికి తమ వంతు పోరాటం చేస్తానన్నారు.

# నైపుణ్యాల పెంపుతో ఉజ్వల భవిష్యత్తు



**నేరేడుచర్ల జూలై 20 ప్రభాత వార్త**

విద్యార్థులు నైపుణ్యాల పెంపుతో ఉజ్వల భవిష్యత్తు ఏర్పరచుకోవచ్చని ఇంపాక్ట్ ట్రైనర్ వీరవల్లి శ్రీలత అన్నారు,ఆమె నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి లోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల లో మండల విద్యాధికారి పుట్లూరు సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వ్యక్తిత్వ వికాస అవగాహన సదస్సులో విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు విద్యనభ్యసించడం వల్ల ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ఆధునిక పోటీ ప్రపంచంలో పట్టుదలతో చదువుతూ నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటూ ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు, వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని తెలిపారు, అవరోధాలు అధిగమిస్తూసమయాన్ని సరైన పద్ధతులు వినియోగించుకుంటూ కొత్తగా నైపుణ్యాలను నేర్చుకుంటూ లక్ష్యం దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళితే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు సాధిస్తారని మన దేశ భవిష్యత్తు అంతా విద్యార్థుల మీదే ఆధారపడి ఉంటుందని. ఆయా రంగాలలో నైపుణ్యానికి సంబంధించిన టెక్నాలజీ కూడా మనకి అందుబాటులో ఉందనీ అన్నారు, శీతల్ దేవి జీవిత కథను, కల్పనా చావ్లా లాంటి జీవిత చరిత్రలు ఆదర్శంగా తీసుకోవాలనితెలిపారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనుకరణ గ, ఆదిలక్ష్మి ్రమరియా, అయేషా, బేబీ స్వాతి వనిత ప్రియదర్శిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## నేడు దొడ్డ నారాయణరావు సంతాప సభ



**నేరేడుచర్ల జులై 20 ప్రభాతవార్త**

స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట యోధులు అమరజీవి దొడ్డ నారాయణరావు సంతాప సభ ను ఈనెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు చిలుకూరు లో నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలిపారు, ఆదివారము నేరేడుచర్లలో నారాయణరావు సంతాప సభ కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయనమాట్లాడుతూ నారాయణరావు ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజల కోసం రాజీలేని నిజాయితీ జీవితం గడిపారని ఆయనధైర్యం, స్వార్థరహిత సేవా దృక్పథం,ఐక్యత భావన, త్యాగశీలత,దృఢమైన సంకల్పం సామాజిక న్యాయం లాంటి అంశాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో మండల, పట్టణ సిపిఐ కార్యదర్శులు కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ తదితరులు పాల్గొన్నారు

## గోరింటాకు జీవన విధానంలో ఒక భాగం



**హుజూర్‌నగర్ టౌన్, జులై 20, ప్రభాతవార్త :**

గోరింటాకు వాడకం నేటి మానవ జీవన విధానంలో ఒక భాగమని నిర్వాహక మహిళ నాయకురా ళ్లు నూకల నిర్మల, వీరేపల్లి ప ద్మావతి లు అన్నారు.హుజూర్ నగర్ పట్టణంలో ఆదివారం పలువురు మహిళల ఆధ్వర్యం లో ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ వివాహాది శుభ కార్యాలతో పాటు మానవ నిత్య జీవితంలో ప్రకృతి వైద్యం లా గోరింటాకు పని చేస్తుందని, అ న్నారు. మన పూర్వీకుల కాలం నుండి అన్ని మతాల సంస్కృతి లో గోరింటాకు పెట్టుకోవడం సాంప్రదాయం గా వస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో మహిళలు నూకల నిర్మల, వీరేవల్లి పద్మావతి, కనమర్లపూడి శ్రీదేవి, గాయత్రి నాగలక్ష్మి ్ర, ఉప్ప ల కుమారి ఉప్పల శివకుమారి, మోహిని, చిన్న శ్రీదేవి, గోళ్ళమ ల్లిక, కాళంగి లత, చేపూరి కళ్యా ణి, ఝాన్సీ రాధా శిరీష లు పాల్గొన్నారు.

## ఆగస్టు 3న లక్కవరంలో ముత్యాలమ్మ జాతర



**హుజూర్ నగర్ రూరల్, జూలై 20, ప్రభాతవార్త:**

మండలంలోని లక్కవరం గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ముత్యాలమ్మ జాతర ఏర్పాట్ల కోసం స్థానిక దేవాలయ ఆవరణలో గ్రామ పెద్దల సమక్షంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆగస్టు 3 న ముత్యాలమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని గ్రామ పెద్దలు , కుల పెద్దలు, కమిటీ సభ్యులు, ప్రజలు ఏకాభిప్రాయంతో నిర్ణయించారు.జాతరలో భాగంగా జులై 31 ఆగస్టు 1, 2 తారీకుల్లో చల్లకుండ ఎత్తే కార్యక్రమం, ఆగస్టు 3 న ముత్యాలమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహిస్తున్నట్లు జాతర నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు . కార్యక్రమంలో చామకూరి గురుపాదం, ఎడ్ల కోటిరెడ్డి ,చవగాని సైదులు , బాడిశ నాగార్జునసాగర్, కొత్త నాగరాజు, జగన్నాథం , వెంకన్న , పుల్లయ్య, గురవులు, చామకూరి మధు, హనుమంతు, కృష్ణ ,కోటయ్య ,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు అన్నదానం

**హుజూర్ నగర్ టౌన్, జూలై 20, ప్రభాతవార్త :**



పట్టణము లో ఉన్న జీప్స్ అనాధ ఆశ్రమం లో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ని యోజకవర్గ నాయకులు మాజీ సర్పంచ్ బాణావత్ వెంకటేశ్వర్లు కుమా రుడు డాక్టర్ సాయి చంద న్ పుట్టినరోజు పురస్కరించు కొని అనాధ పేద విద్యార్థులకు అన్న దానం కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, న్యా యవాది నగేష్ రాథోడ్, ముల్క లపల్లి రాంబాబు, దొడ్డ నర్సింహా రావు, కోలా శ్రీనివాస్ గౌడ్, హ న్ను, మేరీగ సాయి, నిర్వాహకు లు దన్వాల్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ ఎర్రన్న యాదవ్



**చండూరు రూరల్,20జూలై,ప్రభాతవార్త:**

మండల పరిధిలోగల చామలప్లి గ్రామానికి చెందిన గుండెల లింగమ్మ మరణించిన విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ముడిగా ఎర్రన్నయాదవ్ తనవంతు ఆర్థిక సహాయం 10వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు.వారి కుటుంబానికి ,గుండెల నరసింహకు అన్ని వేళలా సహాయం అందిస్తానని మనోధైర్యం కల్పించారు.

## పల్లె పహాడ్ లో ఘనంగా బోనాల పండుగ



**తుర్కపల్లి, జూలై 20 ప్రభాత వార్త**

త్తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అన్ని కుటుంబాలు ఆషాడ మాసం చివరి మాసం సందర్భంగా మహిళలు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పర్యావరణ సమతుల్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**నేరేడుచర్ల జూలై 20 ప్రభాతవార్త**



పర్యావరణ సమతుల్యత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుంద్రెడ్డి సైదిరెడ్డి కోరారుఆయన ఆదివారంలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటటం ఒక చిన్న పని అయితే, దీని ఫలితం ఎంతో మహత్తరమైనదని, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ కారణంగా భూగోళం వేడెక్కుతోందని దీన్ని అరికట్టే మార్గం మొక్కలు నాటటం, చెట్లను సంరక్షి ంచటమేనని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లయన్ కొణతం సీతారాంరెడ్డి, జోన్ చైర్మన్లు బట్టు మధు, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు బసవ కోటేశ్వరరావు, తక్కెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన సిపిఎం నాయకులను పరామర్శించిన జూలకంటి

**నేరేడుచర్లజూలై 20 ప్రభాతవార్త**



ఇటీవల నేరేడుచర్ల పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సీఐటీయు మండల కన్వీనర్ నీలా రాంమ్మూర్తిలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే, సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి వారి గృహాలకు వెళ్లి పరామర్శించారు. ఆయన ప్రమాదం జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు, త్వరితగతిన కోలుకోని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షి ంచారు, ఆయన వెంట సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు తదితరులు ఉన్నారు.

# బసంతపురం హరిజనవాడలో సిసి రోడ్డు నిర్మాణం పై ఫిర్యాదులు...

**రాజాపేట, జూలై 20 (ప్రభాతవార్త)**

రాజాపేట మండలం బసంతాపురం హరిజన వాడలో నిర్మిస్తున్న సిసి రోడ్డు వివాదాలకు దారి తీసింది. దీంతో సంబంధిత అధికారులకు కేసులు నిర్మాణం పై ఫిర్యాదు చేశారు. బసంతాపురం హరిజనవాడలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా పది లక్షల రూపాయల విలువైన సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. కాగా అదే గ్రామానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు మెందు భగవాన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వేసిన సిసి రోడ్డు మంచిగా ఉన్నప్పటికీ దాని పైనే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నట్టు విలేకరులకు చెబుతూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సిసి రోడ్డు



వెంట ఉన్న నివాసితులు కూడా ఇబ్బందులు పడనున్నారని భగవాన్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ఆరోపించారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ వివరణ ఇస్తూ గతంలో 15 సంవత్సరాలకు పైగా జరిగిన సీసీ రోడ్డు నిర్మాణం ప్రస్తుతం డ్యామేజ్ కావడంతో



ప్రయాణానికి ఇబ్బందికరంగా మారడంతో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని పనులు చేపట్టినట్లు చెప్పారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కావడంలేదని ఏఈ చెప్పారు.

# శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ

**,యాదగిరిగుట్ట, జూలై 20 (ప్రభాత వార్త)**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ పుణ్యక్షేత్రంలో ఆదివారం భక్తజనుల రద్దీ కొనసాగింది. ఆదివారం ఆషాడం వరుసగా సెలవులు రావడంతో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ ఉదయం నుంచే సాగింది. తమ కుటుంబ సభ్యులతో



క్యూలైన్ల లో బారులు తీరిన భక్తుల రద్దీ అధికంగా



ఉండడంతో ఆలయ మాడవీధులు, కళ్యాణకట్ట, స్నానం ఆచరించే పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో రద్దీ ప్రాంతంగా నెలకొంది ధర్మ దర్శనం రెండు గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనం గంటన్నర సమయం పడుతుందని భక్తులు అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరిహరులను దర్శించుకున్నారు.

భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో కమిషనర్ వెంకట్రావు



పర్యవేక్షణలో అధికారులు తగు చర్యలు

# సైదాపురం వద్ద అదుపుతప్పి పడిపోయిన యూరియా బస్తాల లోడ్ లారీ

**యాదగిరిగుట్ట జూలై 20 (ప్రభాతవార్త)**

యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో మూలమలుపు వద్ద ఆదివారం యూరియా బస్తాల లోడ్ లారీ అదుప్తప్పి పడిపోయింది. హైదరాబాదు నుండి రాజపేట మండలం బొందుగుల గ్రామానికి వెళుతున్న



లారీ మూలమలుపు వద్ద అదుపు తప్పినట్లు గ్రామస్తులు చెప్పారు. ఈ సంఘటనలో డ్రైవర్ కు తలకు గాయాలు కాగా 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించారు. సీఐ భాస్కర్ దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

# కాటేపల్లి టైర్ల కంపెనీలను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల

**మోటకొండూర్ జూలై 20 (ప్రభాతవార్త)**

మోటకొండూర్ మండల పరిధిలోని కాటేపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన టైర్ల కంపెనీలను ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం సందర్శించారు. క్షేత్రస్థాయిలో కంపెనీని జరిగే ప్రక్రియలను పరిశీలించారు. రైతులకు ఎంతవరకు ఇబ్బంది కలుగు తుందని, కంపెనీ ఏర్పాటుకు గతంలో పర్మిషన్ తీసుకున్నారా ఇప్పటి ప్రభుత్వంలో



పర్మిషన్ తీసుకున్నారా అడిగి తెలుసు కున్నారు.గతంలో తీసుకున్న పర్మిషన్ పై కంపెనీ ఏర్పాటు అయితే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం పై తమపై,తమ ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.అప్పటి గ్రామ



పంచాయతీ సెక్రెటరీ, సర్పంచి గ్రామసభల ద్వారా ఆ కంపెనీ ఏర్పాటు కోసం అనుమతులు ఇవ్వడంతో పాటు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు.కంపెనీలపై వస్తున్న ఆరోపణలపై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పొల్యూషన్ బోర్డ్ అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఈ ప్రాంతంలో ఏర్పడిన



కంపెనీల పరిమిషన్స్ పై , జరుగుతున్న కాలుష్యంపై పూర్తి విచారణ జరపాలని , ఒకవేళ ఈ కంపెనీ ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉంటే కంపెని మూసివేయా లన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పచ్చిమట్ల మదార్ గౌడ్, మండల



పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, నాయకులు జూకంటి మధు భూమండ్ల శ్రీనివాస్, బాల్ద రామకృష్ణ, కొరటికంటి శ్రీధర్ గౌడ్,చాడ శశిధర్ రెడ్డి, బాల్ద సిద్ధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, రైతులు, టైర్ల కంపెనీల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు




## మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య జన్మదిన వేడుకలు



**రాజాపేట జూలై 20 (ప్రభాతవార్త)**

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రమైన రాజపేటలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలిలో నిర్వహించారు మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బాణాసంచా కాల్చారు మిఠాయి పంపిణీ చేశారు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా రాజపేట మండల కేంద్రం లోని గాంధీ చౌరస్తాలో మండల టీఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాల మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మాజీ ప్రజాప్రతినిధుల జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు బేడిదే వీరేశం, ఎడ్ల రాంరెడ్డి, చెరుకు కనకయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ మొలుగు సోమలింగం, ఎర్రగోకుల చంద్రయ్య, టిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మోత్కుపల్లి నవీన్, మండల యువజన ఉపాధ్యక్షులు పాండవులు బిక్షపతి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు గంధ మల్ల సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మ భాస్కర్, తాడూరి రవి,యువజన నాయకులు గజ్జల రాజు, వరిమడ్ల బాలకృష్ణ, మోత్కుపల్లి బాలకృష్ణ,తుమ్మ ప్రశాంత్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

## కంపచెట్లను తొలగించి రోడ్డు ను చదును చేసిన యువత

**రాజాపేట, జూలై 20 (ప్రభాతవార్త)**



రాజపేట మండలం బేగంపేట గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి గుంతలుగా ఉన్న రోడ్డును బేగంపేట గ్రామస్తులు ఆదివారం చదును చేశారు. వాహన చోదకులకు ప్రమాద కరంగా మారిన రోడ్ ను తమ స్వంత ఖర్చుల తో జెల్ల పరమేష్ గౌడ్, సిపిఐ అధ్యక్షులు మూల హరినాథ్, ఆకుల నర్సింహులు, మంత్రాల సుమన్, గౌర వినయ్, చిగుర్ల గణేష్, లు వాహనాల కు ప్రమాదం జరగకుండా జేసీబీ ద్వారా రోడ్డును బాగు చేశారు. గ్రామస్తులు, వాహన దారులు వారిని అభినందించారు.

## టిఎంసి అధినేతకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు

**రాజాపేట, జూలై 20 (ప్రభాతవా ర్త)**



రాజాపేట మండల కేంద్రానికి చెందిన తిరుమల మ్యూజిక్ సెంటర్ అధినేత, తిరుమల బ్యాంకు ఎండి, రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నగునూరు చంద్రశేఖర్ గుప్త జన్మదిన సందర్భంగా ఆదివారం పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయంలో అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామార్చనలు చేయగా, చంద్రశేఖర్ కు ఫోన్ లో, సోషల్ మీడియా ద్వారా, నేరుగా అనేకమంది శుభాకాంక్షలు చెప్పారు.

# ఆకారపు సుదర్శన్ ఆశయ సాధనకు కృషి చేయాలి

.తుంగతుర్తి . జూలై 20. ప్రభాతవార్త

సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యుడుఆకారపుసుదర్శన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ఆకారపు రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆకారపు సుదర్శన్ 15వ వర్ధంతి సందర్భంగా ఆయన ఘాటు వద్ద నివాళులర్పించి మాట్లాడుతూ తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గాలను తెదేపా అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధించాలంటే టిడిపితో సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి టిడిపి పార్టీ ఎన్నికల పరిశీలికుడు రాంబనేష్, బోనగిరి అడక్ కమిటీ నెంబర్ పులుసు శేఖర్ గౌడ్, సూర్యాపేట జిల్లా నాయకులు దండంపెల్లి నరేష్ గౌడ్, మోత్కూర్ ప్రధాన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర, వెంకటేశ్వర్లు, మోత్కూర్ పట్టణ అధ్యక్షులు ఎండి గాలిబ్, శాలిగౌరారం



మండల పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ ,నూతనకల్ మండల పార్టీ అధ్యక్షుడు వేల్పుల చంద్రయ్య ,మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు జలగం నరేష్ గౌడ్ ,మద్దిరాల గ్రామ శాఖ అధ్యక్షులు బొండేకోల శివ, సిల్వేరి లింగరాజు ,తదితిరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేత

.తుంగతుర్తి. జూలై 20. ప్రభాతవార్త

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పులుసు వెంకన్న గౌడ్, తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీభవన్లో ఆదివారం కలిసి వినతిపత్రం అందించారు. ..పెండింగ్లో ఉన్న 710 మంది గీత కార్మికుల రూ.5లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని, 50 ఏళ్లు నిండిన గీత కార్మికులకు కొత్తగా పెన్షన్ అవకాశం కల్పించాలని కోరారు. వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిత్తలూరి కృష్ణమూర్తి గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, మాజీ ఎంపీటీసీ రేగటి రవికుమార్ గౌడ్,



లింగాల రామస్వామి గౌడ్, లక్ష్మయ్య గౌడ్, జలగం రామచంద్రన్ గౌడ్, నాగరాజ్ గౌడ్, గణేష్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# బేతెస్థ మినిస్ట్రీస్ చర్చ్ 18 వ వార్షికోత్సవం

సూర్యాపేట టౌన్, జూలై 20, ప్రభాతవార్త:

స్థానిక ఖాసీంపేట 4వ వార్డు సూర్యాపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ చర్చ్ 18 వ వార్షికోత్సవం బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు పాస్టర్ రాజేష్ లివింగ్ హోప్ చర్చ్ హైదరాబాద్ పాల్గొని దేవుని వాక్యాన్ని బోదించారు అనంతరం పాస్టర్ సిహెచ్ శ్యామ్ ప్రసాద్ సువార్త చర్చ్ కో ఆర్డినేటర్ ఆంధ్ర !! తెలంగాణ మరియు బిషప్ యం పి హెచ్ యస్ మోజెస్ బేతెస్థ మినిస్ట్రీస్ జ్యోతిర్మయుడు అద్భుత స్తుతి గీతాలు పాటల బుక్ ప్రతిష్ట చేసి ప్రారభించారు. అనంతరం వెయ్యి మంది భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా మాట్లాడుతూ ఎన్నో శ్రమల మధ్యలో అన్నో అద్భుతాలు చేసి ఈ 18 సంవత్సరాలు కాపాడిన యేసు క్రీస్తూ దేవాతి దేవునికి కృతజ్ఞతలు తెలియపర్చుచున్నాము అనీ అన్నారు.ఈ కార్యక్రమం లో చార్లెట్ హోం



వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్,పాస్టర్ గుగులోత్ బాలాజీ నాయక్, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,పాస్టర్ యం రూబెన్పాస్టర్ కొండేటి లాజర్,పాస్టర్ జీడీ సుందర్,పాస్టర్ వరికుప్పల మత్తయి, రెవ. బొక్క ఏలీయా రాజు, రెవ. డి. జాన్ ప్రకాష్,యడవెల్లి బిక్షం,యేసుపాదం, తీతు, పేతురు, యాకోబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు అండగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ఇంచార్జ్ చింతపల్లి వెంకటేశ్వర్లు

సూర్యాపేట టౌన్, జూలై 20, ప్రభాతవార్త:

ఎన్ హెచ్ ఆర్ సి సమాజంలో పేద ప్రజలు, బాధితులకు అండగా ఉంటుందని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ చింతపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్ హెచ్ ఆర్ సి వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో వైజాగ్ కేంద్రంగా ఏర్పాటై దేశంలో 14 రాష్ట్రాల్లో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల కొరకు,జవాబ ుదారితనం, పారదర్శకం, చట్టబద్ధంగా పనిచేస్తుందని, ఎన్ హెచ్ ఆర్ సి మూడో వార్షికోత్సవం ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో ఘనంగా నిర్వహించామని, నాలుగో సంవత్సరం హక్కుల పరిష్కారమే ధ్యేయంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళా సాధికారతే లక్ష్యంగా కృషి చేస్తుందని తెలిపారు. ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో త్వరలో పటిష్టంగా కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మా సంస్థ నుంచి అనేక సంస్థలు విడిపోయాయని బోగస్ సంస్థల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. యువత పెడదారిన పడకుండా నిరుద్యోగులు, విద్యార్థుల పక్షాన కృషి చేస్తుందని తెలిపారు. తమ సంస్థ కేంద్ర ప్రభుత్వం, నీతి అయోగ్ లో ద్వారా రిజిస్ట్రేషన్ అయిందని పేర్కొన్నారు. హక్కుల కొరకు పాటుపడుతున్న ఎన్ హెచ్ ఆర్ సి లో యువత, మేధావులు, పౌర సమాజం, చైతన్యవంతమైన వ్యక్తులు, సభ్యత్వం తీసుకోవాలని కోరారు. న్యాయ పరమైన సమస్యల కొరకు సలహాలు, సూచనలు ఇవ్వడానికి లీగల్ టీం పనిచేస్తుంది తెలిపారు. కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ బండ్ల రమేష్, లీగల్ టీం రాష్ట్ర బాధ్యులు బడే సాహేబ్, ముక్కెర శ్రీనివాస్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డివిజన్ మహిళా విభాగం ప్రెసిడెంట్ మాదాను స్వప్న, జనరల్ సెక్రెటరీ బరపటి సునీత, సూర్యాపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ నవిలే నాగయ్య, జిల్లా కన్వీనర్ సారగండ్ల సైదులు, నల్లగొండ జిల్లా చైర్మన్ గోవర్ధన్, జిల్లా కోఆర్డినేటర్ అనుములపురి కృష్ణ, నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ అనుమలపురి నరేష్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



# ప్రమాదకరంగా పాస్తల రోడ్డు

నాగారం జూలై 20 ప్రభాత వార్త



నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి వెళ్లే రోడ్డు కంకర తేలి గుంతలతో ప్రమాదకరంగా మారింది.నూతనంగా రోడ్డు నిర్మాణం చేయాలంటూ ఆదివారం గ్రామానికి చెందిన యువకులు రోడ్డు పై ధర్నా నిర్వహించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. రోడ్డు పూర్తిగా ధ్వంసం అవడంతో రాక పోకలు ఇబ్బందులు కలుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక శాసన సభ్యులు ఇప్పటికైనా రోడ్డు వేయించక పోతే స్థానిక ఎన్నికల ను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజుల అశోక్ అనిల్ శ్రీకాంత్ వినయ్ సంతు వికాస్ జాన్ సతీష్ మధు కృష్ణ చరణ్ మనోహర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ. జులై 20 ప్రభాతవార్త :



నిరుద్యోగతకు ఉపయుక్తం గా ఉండే మెగా జాబ్ మేళాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని విజేత డిగ్రీ!! పీజీ కళాశాల ల ప్రిన్సిపాల్ తె డ్ల ధనుంజయ అన్నారు. ఆదివారం స్థానిక విజేత డిగ్రీ కళాశాల ఆవరణలో వివిధ కంపెనీలతో నిర్వహించిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తాము చేస్తున్న కృషిలో భాగంగా మెట్రో ల్యాబ్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఐటిఐ బిఎస్సి (కెమిస్ట్రీ), బి ఫార్మసీ ఎం ఫార్మసీ ఎంఎస్సీ( కెమిస్ట్రీ), చదివిన 73 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. కంపెనీ ప్రతినిధులు హెచ్ఆర్ ప్రవీణ్, ప్రసాద్ లు అభ్యర్థులకు అంతర్జాల పరీక్ష నిర్వహించి ఇంటర్వ్యూలు చేపట్టారు. ఎంపికైన అభ్యర్థులకు ఫోన్ సమాచారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మధు. ప్రసాదు.దుర్గయ్య.మెట్రో సంస్థ యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదినం పురస్కరించుకొని అన్నదానం

మోత్కూర్ జులై 20 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన పురస్కరించుకొని కోక బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెరువుగట్టు భక్తులకు ఆదివారం అన్నదానం చేశారు. స్కూల్ మున్సిపాలిటీ పరిధిలోని మధురాపురం గ్రామానికి చెందిన కోక బి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ కోక బిక్షం నార్కెట్ పల్లి మండలం చెరువుగట్టు దేవాలయానికి చెందిన భక్తులకు అన్నదానం ప్యాకెట్లు అందించారు. నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తమ ఫౌండేషన్ ముందుండి సాయి శక్తుల మేరకు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చుక్క సోమన్న చుక్క సోని కోక రేణుక కోక గణేశు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 23న జరిగే జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 20 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో ఈనెల 23న జరిగే తెలంగాణ మత్స్య కార్మికసంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని మత్స్యకార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి శీలం శ్రీను అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో సిపిఎం కార్యాలయంలో జిల్లా మహాసభల కరపత్రంను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ జిల్లా సొసైటిలో 185 పెద్దచెరువులు, 675 నీటికుంటలు, రిజర్వాయర్‌లు ఉండగా మొత్తంగా 15,200మంది మత్స్యకార్మిక సభ్య త్వాలను కలిగి ఉన్నారని ఈ చెరువులు, కుంటల ద్వారా సంవత్సరానికి 12,879 టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతుందని కానీ మత్స్యకార్మిక సొసైటీలకు మద్దతు ధర లేక దళారీ వ్యవస్థ రాజ్యమేలుతుందన్నారు. మత్స్య కార్మికులకు ప్రమాద ఇన్సూరెన్స్ రూ.5 లక్షలు, అకాల మరణం చెందితే ఎక్స్‌గ్రేషియా రూ.6 లక్షలు ఇవ్వాలని కోరారు. మత్స్య కార్మికులందరికీ వృత్తిపరమైన ద్విచక్ర వాహనాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే గ్రామ పంచాయితీల పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు మత్స్యశాఖ పరిధిలోకి తేవాలన్నారు. ప్రతి మండలకేంద్రంలో చేపల మార్కెట్లు ఏర్పాటు చేయడంతో పాటు జిల్లా కేంద్రంలో చేప పిల్లల కేంద్రం ఏర్పాటు చేయాలని



కోరారు. మత్స్యకార్మిక సంఘం మహిళ సొసైటీలకు రూ.10 లక్షల రుణ సౌకర్యం కల్పిం చాలన్నారు. మత్స్య కార్మిక సొసైటికి రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన మత్స్య కార్మికులకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగారపు పాండు,రైతు సంఘం నాయకులు పల్లె వెంకటరెడ్డి,మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,నాయకులు చింతకాయల మల్లయ్య,శీలం సాంబయ్య,ఇంటి తిరపయ్య,పంగ వెంకటి,కనకమ్మ,శీలం యశోద,చింతకాయల యశోద తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 20 ప్రభాతవార్త*



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని హుజూర్‌నగర్ సబ్ జైల్ అధికారి మంగ్తానాయక్ అన్నారు. ఆదివారం సిబ్బందితో కలిసి పట్టణ పరిధిలోని మిట్స్ కాలేజీ సమీపంలో గుట్టల వద్ద విత్తన బంతులను విసిరి వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైళ్ల శాఖ ఐజి డాక్టర్ సౌమ్యమిశ్రా, డిఐజి డాక్టర్ శ్రీనివాస్, డీఎస్పీ శోభన్‌బాబుల ఆదేశాల ప్రకారం ఖాళీ ప్రదేశాలలో మొక్కలు పెరిగే విధంగా విత్తన బంతులను వేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు వృక్షాలను సంరక్షించుకుంటే పర్యావరణ సమ తుల్యత ఏర్పడి సమృద్ధిగా వర్షాలు కురిసి అన్ని రకాలుగా ప్రకృతి అనుకూలిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సిబ్బంది సీతయ్య,భాస్కర్,ప్రవీణ్,అజయ్‌లు ఉన్నారు.

## స్థానిక సంస్థల్లో ఉద్యమకారులను విస్మరిస్తే తగిన మూల్యం చెల్లిస్తారు

*రామన్నపేట, జూలై 20 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులకు స్థానిక సంస్థల్లో సముచితమైన న్యాయం కల్పించాలని టి యు ఎఫ్ రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం టి.యూ.ఫ్ ఆధ్వర్యంలో రామన్నపేటను తిరిగి నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి ఈనెల 22న గన్ పార్క్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి స్థానిక నేతలు పార్టీలకతీతంగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం ఉద్యమకారుల ప్రత్యేక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఉద్యమ నాయకులను కలిసి తాము అధికారంలోకి వస్తే అన్ని రకాలుగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ అధినాయకులు మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఉద్యమకారునికి 250 గజాల స్థలాన్ని కేటాయించాలని, ఉద్యమకారులకు నెలకు 25 వేల పెన్షన్ అందించాలని, ఉచిత రవాణా సౌకర్యం ,ఉచిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చలో గన్ పార్క్ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

*ఆత్మకూరు(ఎం), జూలై 20 ప్రభాతవార్త:*



మాజీ ఎమ్మెల్యే బూడిది భిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాస కవితఇంద్రారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గడ్డమీది రమేష్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, అబ్బ సాయిలు, కొమ్మరాజుల శ్రీనివాస్ వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు యూత్ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత కార్డుల పంపిణీని విజయవంతం చేయాలి

*భువనగిరి రూరల్ జూలై 20 ప్రభాతవార్త:*



నేడు పట్టణ కేంద్రంలోని ఏ ఆర్ గార్డెన్ ఉదయం 10 గంటలకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ నిర్వహిస్తున్నట్లు స్థానిక తహసిల్దార్ అంజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి హాజరవుతున్నారని లబ్ధిదారులు సకాలంలో హాజరై కార్డుల పంపిణీని విజయవంతం చేయాలని కోరారు.

## జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

*ఆత్మకూరు(ఎం), జూలై 20 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఎన్ఎస్ యుఐ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కళాశాల ఏర్పాటు చేసేలా చూస్తానని సానుకూలంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు యాస సుభాష్, పట్టణ అధ్యక్షుడు లోడి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిత్తర్ల అనిల్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొలుగూరి రాజు, పోతగాని మల్లేష్ గౌడ్, రాజమల్ల ప్రసాద్, చేపూరి సోమేశ్వర్ సాయి, బీసు భాస్కర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టమ్మకు ఘన నివాళులు

*మోత్కూర్ జులై 20 ప్రభాతవార్త*



రాష్ట్ర మీడియా సెల్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి అధ్యక్షులు, నార్త్ జోన్ ఇంచార్జ బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు మాతృమూర్తి కిష్టమ్మ ఇటీవల మరణించారు. ఆదివారం వారి మిత్రులు, స్నేహితులు, డి.ఎస్.పి కడారి వెంకటరెడ్డి, డీఎస్పీ భాస్కర్ గౌడ్, బీజేపీ నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి గూడ మధుసూదన్ యాదవ్ తీగల శ్రీధర్ గౌడ్ తదితరులు బొడ్డుపల్లి కిష్టమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## అక్రమంగా పశువులను తరలిస్తున్న లారీ పట్టివేత

*చౌటుప్పల్, జూలై 20 ప్రభాతవార్త*



కొత్తగూడెం ఎలాంటి అనుమతులు లేకుండా లారీలో పశువులను హైద్రాబాద్‌లోని బహదూర్‌పురకు తరలిస్తుండగా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద పశువుల లారీ నెం.టిఎస్12యుఎ5453ని పోలీసుల సహకారంతో భజరంగ్‌దల్ కార్యకర్తలు ఆదివారం అడ్డుకుని పట్టుకున్నారు. ఈ సందర్భంగా లారీలో అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకుని పెట్రోలింగ్ మోబైల్-1 పోలీసులకు అప్పగించారు. పట్టుబడిన వాటిలో ఆవులు 18, ఎద్దులు 17 ఉన్నాయి. పట్టుబడిన గోవులను రాజాపేట మండలం చల్లూరి గోశాలకు తరలించారు. ఈ మేరకు లారీ డ్రైవర్ మహ్మద్ మోహినోద్దిన్‌పై కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## అర్హులందరికీ వితంతు పెన్షన్లు అందించాలి

*చౌటుప్పల్, జూలై 20 ప్రభాతవార్త*



అర్హులైన ప్రతి మహిళకు వితంతు పెన్షన్లు అందించాలని సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. కుటుంబ పెద్ద అయిన భర్తను కోల్పోయిన మహిళలు ఏళ్లు గడుస్తున్నా నేటి వరకు వారికి వితంతు పెన్షన్ అందించలేదన్నారు. కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా అధికారులు స్పంది ంచకపోవడం దారుణమని, ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన ప్రతి వితంతు మహిళకు ఆసరా పెన్షన్ అందించాలని ఆయన కోరారు.

## పిసిసి ఎఫ్ ఓ స్వర్ణ మేడం కు మెమోరండం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా వారు 30 పడకల గల నూతన ప్రభుత్వ హాస్పిటల్ మంజూరు కాగా హాస్పిటల్ కు కావలసిన భూమిని కేటాయించగలరని కోరుతూ.. పిసిసి ఎఫ్ ఓ స్వర్ణ మేడమ్ కు మెమోరాండం అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య కార్యక్రమంలో కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వర్రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి !!, ఎక్స్ ఎంపీపీ కొత్తగూడ బానోత్ విజయ రూప్సింగ్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్. మాజీ వైస్ ఎంపీపీ జంపయ్య, .బూర్క పుష్పలత నరేందర్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ.గుమ్మడి సమ్మయ్య కొత్తగూడ టౌన్ అధ్యక్షులు.కొత్తగూడ ఎక్స్ సర్పంచ్ మల్లెల రణధీర్.



కొత్తగూడ మండల యూత్ అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నోముల ప్రశాంత్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓ బి సి నాయకులు వల్లపు రంజిత్. కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు వెల్దండి వేణు. మల్లెల లక్ష్మణ్. యాకూబ్ పాషా. ఇమ్రాన్. తదితరులు

## యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతర

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని రేపాక గ్రామములో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ముత్యాల పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గ్రామములోని పుర వీధుల గుండా డప్పు చప్పుళ్ళతో బోనాలను మహిళలు నెత్తిన పెట్టుకొని పోచమ్మ ఆలయం వరకు చేరుకుని తల్లికి ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పించారు.ఆ వరుణ దేవుడు కరుణించి వర్షాలు భారీగా కురవాలని వేడుకున్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతప్రభాతవార్త



రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు రూ.4,95,860 గల చెక్కులను కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు (లావణ్య వెంకన్న.)కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్.స్థానిక కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్.మల్లెల లక్ష్మణ్. ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంపదను పరిశీలించిన పిసిసిఎఫ్

## అడవుల రక్షణ గురించి సిబ్బందికి సూచనలు

గూడూరు, జూలై 20, ప్రభాతవార్త



అటవీశాఖ గూడూరు వైల్డ్‌లైఫ్ డివిజన్ పరిధిలోని అడవులను, పర్యాటక కేంద్రాలను అటవీశాఖ తెలంగాణ పిసిసిఎఫ్ డాక్టర్ సిహెచ్ సువర్ణ ఆదివారం సందర్శించారు. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం గూడూరుకు చేరుకున్న పిసిసిఎఫ్ తొలుత మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ సమీపంలోని భీమునిపాదం ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ విస్తరించి ఉన్న అడవులతో పాటు జలపాతాన్ని సందర్శించారు. జలపాతం ఉరకలు వేసే సమయంలో అక్కడి సుందర దృశ్యాలను తిలకించేందుకు వచ్చే సందర్శకుల సౌకర్యం కొరకు అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కొత్తగూడ మండలంలోని గుంజేడు అటవీప్రాంతాన్ని పరిశీలించిన పిసిసిఎఫ్ ముసలమ్మతల్లి ఆలయానికి వెళ్లి



అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఏర్పాటు చేయనున్న ఎకోటూరిజం పార్కుకు సంబంధించి చేపట్టాల్సిన పనుల గురించి జిల్లా అటవీ అధికారులతో చర్చించారు. ఆ ప్రాంతంలో అడవుల విస్తీర్ణాన్ని అధికారులు మ్యాపు ద్వారా పిసిసిఎఫ్‌కు వివరించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని కూడా ఆమె తిలకించారు. అనంతరం కొత్తగూడ, గంగారం మండలాల్లోని అడవులను, అటవీ రక్షణ కొరకు ఏర్పాటు చేసిన వాచ్ టవర్స్, గ్రీన్‌హిల్స్ క్యాంపింగ్ సైట్‌తో పాటు ఇతర నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అడవుల రక్షణ గురించి తీసుకోవాల్సిన చర్యల గురించి స్థానిక అధికారులకు, సిబ్బందికి పిసిసిఎఫ్ పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రికొత్తగూడెం సర్కిల్ సిసిఎఫ్ భీమానాయక్, మహబూబాబాద్ డిఎఫ్ఓ విశాల్‌బత్తుల, గూడూరు ఎఫ్‌డిఓ చంద్రశేఖర్‌రావు, గూడూరు, కొత్తగూడ, గంగారం రేంజ్‌ల ఎఫ్ఆర్వోలు డిఆర్వోలు, ఎఫ్ఎస్ఓలు, ఎఫ్‌బిఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యత కుటుంబానికి హార్దిక సహాయం అందజేసిన మాజీ ఉపసర్పంచ్ సురేష్

కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతవార్త



మండలం లో ని తాటి వారి వేంపల్లి గ్రామపంచాయతీలో మాసంపల్లి తండాకు చెందిన ఇటీవల కారు యాక్సిడెంట్ లో మాలోతు రెడ్డి కొడుకు మాలోవు చందు మరణించగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంగా మాజీ ఉప సర్పంచ్ గూగు లోతు సురేష్ నాయక్ ఆర్థిక సహాయంగా నాలుగువేల రూ.4000 అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఏ సీతారాం నాయక్ జి దశరథ్ నాయక్ జి భగవాన్ నాయక్ ఏ నరసింహ నాయక్ జి నరేష్ ఏ హరి బి బాలాజీ నాయక్ బి రాజు జి మూర్తి తదితరులు పాల్గొని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పొదుపు సంఘాల మహిళలకు ఫర్నీచర్ అందజేత


కేసముద్రం, జూలై 20, ప్రభాతవార్త

మండలంలోని కల్వల, అన్నారం గ్రామాలకు చెందిన పొదుపు సంఘాల మహిళలకు వేం ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫర్నిచర్ అందజేసారు. ఈమేరకు ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ఈ ఫర్నీచర్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని డ్వాక్రా సంఘాలకు నూతన భవనాల నిర్మాణాలకు, ఇతర సౌకర్యాల అవసరాలకు వేం ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాయమందించేందుకు తాను భాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మందాటి కళావతితో పాటు మూల లావణ్య, గంట కవిత, జల్లె రజిత, కొయ్యగూరి కవిత, కొమ్మాల పద్మ, గంట పుష్పలత, గాడిపెల్లి ప్రమీల, పెదగాని సుజాత, మీనా, కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎల్లగౌడ్, బాలకృష్ణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జయేందర్‌రెడ్డి, చందు, పృధ్వి, వాసు, రామచంద్రు పాల్గొన్నారు.




## మార్కెట్ చైర్మన్‌కు ఎమ్మెల్యే దొంతి అభినందన

కేసముద్రం, జూలై 20, ప్రభాతవార్త



ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ల సంఘం గౌరవాధ్యక్షుడిగా ఎన్నికైన కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభినందించారు. ఈమేరకు ఆదివారం నర్సంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మార్కెట్ చైర్మన్‌ను శాలువాతో సత్కరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెట్ చైర్మన్ల సంఘం ఎన్నిక ప్రక్రియ ఆదివారం నర్సంపేటలో నిర్వహించినట్లు సంజీవరెడ్డి తెలిపారు.

## గ్రీన్ హిల్స్ క్యాంపింగ్ ను సందర్శించిన పీసీసీఎఫ్

గంగారం జులై20 ప్రభాతవార్త

గంగారం మండలంలోని మడగూడెం గ్రీన్ హిల్స్ క్యాంపింగ్ సైట్ ను ఆదివారం పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ సందర్శించి ఈ సందర్భంగా పిసిసిఎఫ్ డా,, సువర్ణ మాట్లాడుతూ రేంజ్ సిబ్బందికి అటవీ రక్షణలో భాగంగా పోడు నారకాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోడు నరుకుతే కఠిన చర్యలు ఉంటాయని చెట్లను నరకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు అనంతరం పోనుగొండ్ల అడవిలో ఏర్పాటు చేసిన వాచ్ టవర్ ను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జోన్ సిసిఎఫ్ బిమానాయక్,మహబూబాబాద్ డిఎఫ్ ఓ విశాల్ ఎఫ్ డిఓ చంద్రశేఖర్ ,కొత్తగూడ గంగారం రేంజ్ అటవీ క్షేత్రాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా సుదర్శన హోమములు

మేళ్లచెరువు జూలై 20 ప్రభాతవార్త



శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి ఆలయంలో ఆదివారం సుదర్శన హోమములు, లక్ష్మిగణపతి హోమములు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.




మండలంలోని అన్ని గ్రామాలలో ముత్యాలమ్మ తల్లి, బంగారమ్మ తల్లి, అంకమ్మ తల్లి, మైసమ్మ తల్లి, లక్ష్మి తిరుపతమ్మ తల్లి అన్ని గ్రామ దేవతల ఆలయాల లో అమ్మవార్లకు బోనాల చెల్లింపులు, మొక్కుల బదుల సమర్పణ, కుంకుమార్చనలు, వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపా కరాధాక ృష్ణమూ ర్తిశర్మ, శివ విష్ణు వర్ధ న శర్మ, శివధ నుంజయ శర్మ, భానుకి రణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారా చార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

మిర్యాలగూడ. జూలై 20 ప్రభాతవార్త



నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను సత్వరమే పూర్తిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం అధికారులు, స్థానిక నేతలతో కలిసి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు.




నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని అందుకు సంబంధించిన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే అధికారులకు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇరిగేషన్ పనులు పూర్తయితే 12,236 ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. పనులు పూర్తిచేసి రైతులకు లిఫ్టును అందుబాటులోకి తీసుకురావాలన్నా రు. ఆయన వెంట డి ఈ కేశవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్. మండల పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్. నాయకులు నాగయ్య తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే మార్నింగ్ వాక్

ఆత్మకూరు (ఎం), జూలై 20 ప్రభాతవార్త:



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని చేపట్టామని ప్రభ ుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం ఉదయం మండల కేంద్ర ంలోనీ పలు కాలనీలలో మార్నింగ్ వాక్ చేశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ పరి ష్కరి ంచేలా అప్పటికప్పుడు ఆఫీస ర్లకు ఆదేశాలిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేసేలా సిసి రోడ్లు, డ్రైనేజీలు అవసరం ఉన్న చోట బోర్లు వేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిని, వార్డుల్లో ఉన్న సమస్యలను లబ్ధిదారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు త్వరిగతిన పూర్తి చేసి సకాలంలో బిల్లులు పొందాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక పట్ల అధికారులు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. నాడు బీఆర్ఎస్ హయంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజా ప్రభుత్వం హయాంలో గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. మొదటి విడతగా ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. పలు కాలనీలలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లు లేవని వాటిని పరిశీలించి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన కొండ ఆనంద్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాగా వారి పార్థివ దేహానికి ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందటి అనంతరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్, మాజీ సర్పంచ్ జన్నాయికుడే నగేష్, మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దసాని సిద్ధులు గౌడ్, పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినోద, మాజీ ఉపసర్పంచ్ నవ్య భాస్కర్, మండల నాయకులు తండ శ్రీశైలం గౌడ్, కట్టేకోల హనుమంత్ గౌడ్, ఎద్దు వెంకన్న, పైల్ల దామోదర్ రెడ్డి, గుండెగాని ఐలయ్య గౌడ్, బొంత అంజయ్య, మోహన్ రెడ్డి, చిత్తర్ల అనిల్ గౌడ్, ఊగే నరేష్, కానుకుంట్ల యాదగిరి, ఎలగందుల మహేష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## సీజ్ చేయబడిన వాహనాలకు ఆరు నెలల గడువు


సూర్యాపేట జూలై 20 ప్రభాతవార్త:



తనికిల్లో పోలీసుల స్వాధీనంచేసుకున్న ద్విచక్ర వాహనాలను సభందిత య జమానులు త్వరితగతిన సరైన పత్రాలు చూపి తీసుకెళ్లాలని జిల్లా ఎస్పీ శ్రీ నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ నేరాలు, వాహనాలు తనిఖీల్లో పోలీసులు స్వాధీనం చేసుకోబడి పోలీసుల ఆధీనంలో జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్ మోటార్ వాహనాల విభాగంలో ఉన్న 166 ద్విచక్ర వాహనాలను పోలీస్ లకు సైరైన పత్రాలు చూపి యాజమానులు విడిపించుకోవాలని ఎస్పి గారు సూచించారు. ఆరునెలల గడువులోగా జిల్లా పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం నందు సరైన పత్రాలు సమర్పించి విడిపించుకోవాలి. లేకపోతే కాలం చెల్లిన వాహనాలను పాతసామానుకు, సామర్థ్యం ఉన్న వాటిని వేలం కు పంపడం జరుగుతుంది అన్నారు. వీటి వివరాలను జిల్లా పోలీస్ ఫేస్బుక్, ఎక్స్ నందు పొందుపరుస్తాము అన్నారు.

## ఆకట్టుకున్న మహర్షి స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

బీబీనగర్, జూలై 20 ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన మహర్షి మోడల్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో బంజారా జానపద నృత్యాన్ని ప్రదర్శించి అందరి మన్ననాలను పొందారు. గురు పౌర్ణమి సందర్భంగా మహంతి ఆర్ట్స్ థియేటర్ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనను, కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కూచిపూడి నాట్యాచార్యులు, ఏలేశ్వరపు చలపతి శాస్త్రి విద్యార్థులు చేసిన ప్రదర్శనను చూసి చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారులకు నృత్యం నేర్పిన కూచిపూడి రిథమ్స్ సొసైటీ వ్యవస్థాపకులు నారమల్ల శివప్రసాద్, పాల్గొన్నారు

## శాంతి భద్రతల కోసమే కాటన్ సెర్చ్

### .సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్..

సూర్యాపేట జూలై 20 ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణ కోసం కాటన్ సెర్చ్ నిర్వహించినట్లు డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ చౌరస్తా వద్ద ఆదివారం రాత్రి కాటన్ సెర్చ్ ద్వారా ప్రతి ఇంటినీ పోలీసులు తనిఖీలు నిర్వహించి..శాంతిభద్ర పరిరక్షణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డియస్పి మాట్లాడుతూ..పట్టణంలో శాంతి భద్రతల కోసం జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు కాటన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. అక్కడ ప్రజలకు సైబర్ నేరాలు గంజాయి మాదకద్రవ్య వాడకం వల్ల జరిగే అనర్థాలను గురించి వారికి వివరించారు. పట్టణంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్డన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం ప్రజలను అప్రమత్తం చేయడమే అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రయాణించే సమయంలో వాహనాల అన్ని సర్టిఫికెట్లను వెంట ఉంచుకోవాలన్నారు. అలాగే సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సరైన పత్రాలు అందజేసి వాహనాలు తీసుకెళ్లాలని తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. సరైన పత్రాలు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు 46 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, ఒక కారు ను పట్టుబడి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటయ్య, రూరల్ సీఐ రాజశేఖర్, పట్టణ ఎస్ఐ లు ఏడుకొండలు, ఆంజనేయులు, బాలు నాయక్, గోపికృష్ణ, శ్రీకాంత్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఏఎస్ఐ శంకర్, నరేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు, రైటర్ లక్షి ్మనారాయణ, బజార్, 70 మంది సిబ్బంది పాల్గొన్నారు.